# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం!..
కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ


కాకినాడ | సంపుటి:01 | సంచిక:17 | మంగళవారం | జనవరి 21 , 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# ఓ గానమా నీకెన్ని గాయాలే..

(కృష్ణ సింధు,
ప్రజాభూమి ప్రతినిధి, క్రైం)

"నా పాట పంచామృతంనా గానాన గీర్వాణి స్నానాలు సాగించవల్లకి మీటగ పల్లవపాణిశారద స్వరముల సంచారానికి. చరణములందించనాగళము కొలను కాగా ప్రతి పాట పద్మమేగాపదము వెల్లివిరిసి రాదావిధిసతి పాదపీఠి కాగాశృతిలయలు మంగళహారతు లైస్వరసరళి స్వాగత గీతికలైప్రతిక్షణం సుమార్చనంసర స్వతీ సమర్పణంగగనము గెలువగ గమకగతులు సాగప శువుల శిశువుల ఫణుల శిరసులూగనా పాట పంచామృతం"ఇది పాట పల్లవి శృతి లయ, గానం లో ఉన్న గొప్పదనాన్ని మహనీయులు ఎంత చక్కగా వివరించారు.కానీ నేడు ఆలాంటి మధుర గాణాలకు ఎన్నేన్ని గాయాలు అవుతున్నాయో చూస్తుంటే ఆ గాయకులు గగనానికి పోయి బ్రతికి పోయారేమో అని సంతోషించాలో లేక బాధ పడాలో తెలియక గాయక ప్రపంచం గాఢాంధకారం లో మునిగిపోతొంది. అసలు సంగీతం శబ్దాన్ని కాలంతో మేళవించి వినసొంపుగా మార్చే విలక్షణమైన ప్రక్రియ. సంగీతం విశ్వమంతా వ్యాపించి ఉంది. ప్రకృతిలో సంగీతం మిళితమై జీవన గమనంలో భాగమై పోయింది. ఇదొక సుప్రసిద్ధమైన చతుషష్టి కళలలో ఒకటి.వాయిద్యాలు మోగిస్తూ పాటలు పాడుతున్న భారతీయ మహిళలుసం గీతం ప్రాథమిక లక్షణాలు శృతి, రాగం, తాళం, పల్లవి మొదలైన శబ్ద లక్షణాలు. మ్యూజిక్ అనే పదం గ్రీకు భాష నుండి వచ్చింది. సంగీతం నిర్వచనం, లక్షణాలు, ప్రాముఖ్యత మొదలైనవి ఆ దేశ సంస్కృతి, సాంఘిక నిర్మాణాన్ని బట్టి మారుతుంది. శాస్త్రీయ సంగీతం ఒక నిర్ధిష్టమైన సాహిత్యపరంగా రచించబడిన రాగాలకు నిబద్ధితమై ఉంటుంది.

ఈ రాగాలు అనంతమైనవి. కొన్నింటిని పాడేవారిని బట్టి మారతాయి. సంగీతం సాహిత్యంతో మేళవించి నాట్యం ,నాటకం లలిత కళలు సినిమా మొదలైన దృశ్య కావ్యాలుగా మలచబడ్డాయి. గానం అనేది కంఠ స్వరంతో సంగీత ధ్వనులు ఉత్పత్తి చేసే ఒక కళ. గానం చేసే వ్యక్తిని గాయకుడు లేదా గాత్రధారి అంటారు. వినసొంపుగా గానం చేసే వారిని గాన కళాకారులు అంటారు. గాయకులు సంగీత వాయిద్యాలతో తోడుగా లేదా లేకుండా పాటలు పాడుతారు. గాయకులు గాయక బృందం లేదా వాయిద్య కారుల బృందం వంటి సంగీతకారుల బృందంలో పాడటం తరచుగా జరుగుతుంది. గాయకుడు సహగాయ కులతో కాక ఒంటరిగా ప్రేక్షకుల కోసం పాడితే దానిని సోలో గానం అంటారు. సోలో గానంలో ఎంతమంది సంగీత వాయిద్యకారులు సంగీతాన్ని వాయించినప్పటికి గానం చేసేది మాత్రం ఒకే ఒక్క గాయకుడు మాత్రమే. ఇది మత భక్తి యొక్క రూపంగా, అభిరుచిగా, ఆనందం, సౌకర్యం, ఆచారం యొక్క మూలంగా, సంగీత విద్యలో భాగంగా లేదా వృత్తిగా చేయవచ్చు. గానం చేయడంలో రాణించడానికి సమయం, అంకితభావం, బోధన, క్రమమైన అభ్యాసం అవసరం.

రోజూ ప్రాక్టీస్ చేస్తే, శబ్దాలు మరింత స్పష్టంగా, బలంగా మారతాయి. వృత్తిపరమైన గాయకులు సాధారణంగా వారి వృత్తిని క్లాసికల్ లేదా రాక్ వంటి ఒక నిర్దిష్ట సంగీత శైలిని ఎంచుకుంటారు, అయితే కొంతమంది వృత్తిపరమైన గాయకులు ఒకే రకం గాన కళపైనే కాక క్లాసికల్, రాక్ వంటి ఇతర గాన కళలలోను తమ గాన ప్రతిభను ప్రదర్శించి రాణించగలు గుతారు. గాన విద్యార్థులు గానం చేయుటలో మెళకువలు నేర్చుకొనుటకు సంగీత పాఠశాలలో చేరి గాత్ర బోధకుడు లేదా స్వర శిక్షకుడి నుండి గాత్ర శిక్షణ పొందుతారు. గాన శిక్షణలో రాణించిన గాన విద్యార్థులు వృత్తిపరమైన గాయకులుగా ఎదుగుతారు.

మిగతా 2లో

-గతులు తెలియక పోయినా గాన గంధర్వులవుతుంటే..
-ఓ గాన గంధర్వ ఏమిటయ్యా ఈ ఘోరాలు..
-మీరు గగనానికి ఏతెంచి బ్రతికి పోయారు..
-లేదంటే ఈ గానాలు విని మీ గొంతులు కోసుకునేవారేమో..
-రాగమా ఏమిటీ ఈ మాయ రోగం..
-తాళమా ఏమిటే ఈ తలతిక్క పనులు..
-అనురాగమా నీకెందుకే ఇన్ని అగచాట్లు..
-చరణమా నీకు చావొక్కటే తప్పలేద నుకుంటా..
-పల్లవి ఇంకెక్కడికి పారిపోకుమా..
-సంగీతమా ఇక్కడ ఇంగిత జ్ఞానం లేకపోయేనే..
-అనులోమ విలోమాలు తెలియక పోయినా ...
-అమ్మా సరస్వతి ఏమిటమ్మా ఈ సరగాల గోల
-ఎవరి ఆనందం కోసం ఈ ఆలాపనలు..
-ఎన్ని కష్టాలొచ్చేరా ఈ పాటల ప్రపంచానికి..
-ఏమి పాపం చేసిందో ఈ పాడు లోకం..
-పైసలకోసం ఇన్ని పాట్లు పడాలా ..
-పైసల కోసం పాటకే ప్రాణం తీస్తుంటే..
-పదాల స్పష్టత రాదు...చరణాలను చక్కగా పలకలేరు..
-మాటే స్పష్టత ఉండదు...పాటల మాంత్రికుడని మనీతో మేనేజ్..
-మని ఇస్తే ఇంకెన్ని మాయలు చేస్తారో...
-ఆహా ఇంకెంత కాలమో ఇలా...

# ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుంది

## -ఏపీని వర్క్ ఫ్రం హోమ్ హబ్‌గా చేయాలనేది లక్ష్యం
## -దావోస్‌లో చంద్రబాబు



దావోస్:ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకే రాజకీయాల్లోకి వచ్చేలా యువతను ప్రోత్సహించి నట్లు చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా చంద్రబాబు దావోస్‌లో పర్యటిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా జ్యూరిచ్‌లో అక్కడి పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. యూరప్‌లోని 12 దేశాల నుంచి వ్యాపారవేత్తలు ఈ సమావే శానికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ తెలుగువారుంటారని, అవకాశం ఉన్న ప్రతిచోటుకీ మనవాళ్లు వెళ్లిపోతారని చెప్పారు.అన్ని దేశాల్లో తెలుగువాళ్ల ఫుట్ ప్రింట్ ఉంటుందన్నారు. తెలుగువాళ్లు ఎక్కడైనా గొప్పగా పని చేస్తారని చంద్రబాబు చెప్పారు. పట్టుదల ఎక్కువ. నైపుణ్యాలు పెంచుకుంటారు. నేను తాను జైల్లో ఉన్నప్పుడు అనేక దేశాల్లోని తెలుగువాళ్లు నిరసన తెలిపారని అన్నారు. అప్పుడు ఇన్ని దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారా? అని ఆశ్చర్యపోయాయని అన్నారు. మరో జన్మ ఉంటే తెలుగువా డిగానే పుట్టించాలని దేవుడిని కోరుకుంటున్నానని చెప్పరు. యువతలో సరికొత్త ఆలోచనలు రావాలి... చైతన్యవం తులు కావాలని చంద్రబాబు సూచించారు.హైదరాబాద్‌లో భూములకు మంచి ధర వస్తుందని ఆనాడే చెప్పానని చంద్రబాబు గుర్తు చేశారు.

మిగతా 2లో



# గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు

-ఆదాయ ప్రాతిపదికతతోపాటు జనాభా ప్రాతిపదికనను జోడించి కొత్త గ్రేడ్లు
-గ్రేడ్లు ఆధారంగా సిబ్బంది కేటాయింపు...
గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందితో సమన్వయం
-అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు కమిటీ ఏర్పాటు
-ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ సమీక్షలో నిర్ణయం

# ఎపిలో వరల్డ్ క్లాస్ పిజిఎ గోల్ఫ్ సిటీ ఏర్పాటు!

2

-మంత్రి లోకేష్ ను కలిసిన స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు
-15రోజుల్లోనే అనుమతులు మంజూరుచేస్తామని హామీ






# సిటీ ప్లానర్ చిత్రాలు చూడతరమా...?

-జాతీయ రహదారి జారిపోయినట్లుందేమో..
-ప్లానుల్లో భలే భలే ప్లాన్ వేసినట్లు ఉన్నారే.. ?
-కమిషనర్ కల్లకు కూడా గంతలు కట్టారేమో..
-ఇదేమి పురపాలక కార్యాలయమో..
-ఇందులో కరేప్షన్ ఉందా లేదా...
-ఈ చిత్రాల వెనుక విచిత్ర కథేమిటీ..
-ఈ అవినీతి కథలకు అంతముందా లేదా ..
-తప్పుడు ప్లాన్ అయితే తిరిగి ఏమి చేస్తారు..
-కుమ్మరి పాలెం కట్టడాల మాయేమిటీ...?
-కాసుల కోసమే అయితే కట్టడాలు కట్టుకోనిస్తారా ..
-ఇన్ని కక్కుర్తి పనులు చేస్తుంటే
కమిషనర్ కార్యాలయం కిమ్మనదా ...
-ఇందులో కూడా తెలియని సత్యం దాగి ఉందా...
-అక్కడ అనుకుంటున్నది సత్యము కాదా..
-ఇన్ని అ సత్యాలు ఉంటే కట్టడి చేయలేరా..
-అయ్యా కమిషనర్ గారు కాస్త కన్నెత్తి చూడరా..
-కుమ్మరి పాలెం చిత్రాలు ...సిటీ ప్లానర్ చిత్రాలేమిటో...

రేపటి సంచికలో... మీ ప్రజాభూమి లో...

మంగళవారం
జనవరి 21
2025
ప్రజాభూమి

## లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్

ప్రజాభూమి పలాస:తెలుగు సినీ ఇండస్ట్రీలో మరియు రాజకీయ రంగం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉండే తెలుగువారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న ఆల్ టైమ్ లెజెండ్ డాక్టర్ నందమూరి తారకరామారావు గారి సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఏటా ఎన్టీఆర్ వర్ధంతి రోజున ఆ మహానుభావునికి నివాళిగా జి ఎల్ ఓ డబల్ యుసంస్థ ఆధ్వర్యంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష సమక్షంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ పలాస పార్టీ కార్యాలయం ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము రక్తదానం ప్రాణదానంతో సమానం. సమాజ శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆ మహానుభావుడికి ఘనమైన నివాళి అర్పిద్దాం.లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ లో పాల్గొని,ప్రాణ దీపాలు వెలిగిద్దాం.



# ఓ గానమా నీకెన్ని గాయాలే..

మొదటిపేజీ తరువాయి

కొంతమంది గానశిక్షణ తీసుకోకుండానే స్వయం అభ్యాసం ద్వారా వృత్తిపరమైన గాయకులుగా రాణించారు. ఉదాహరణకు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం స్వయం అభ్యాసం ద్వారా గాన కళాకారుడిగా రాణించారు. ఇక రాగం తానం పల్లవి అంటే కర్ణాటక సంగీతంలో పాడే ఒక రూపం , ఇది సంగీతకారులను చాలా వరకు మెరుగుపరుస్తుంది. ఇది భారతీయ శాస్త్రీయ సంగీతం యొక్క అత్యంత పూర్తి అంశాలలో ఒకటి, ఇది సంగీతకారుడి యొక్క మొత్తం ప్రతిభను మరియు జ్ఞానం యొక్క లోతును ప్రదర్శిస్తుంది. ఇది రాగ ఆలాపన , తానం , నిరావల్ , మరియు కల్పనాస్వరాలను కలిగి ఉంటుంది."రాగం తానం పల్లవి " సందర్భంలో " రాగం " రాగం ఆలపనను సూచిస్తుంది - మొదటి భాగం. స్వచ్ఛమైన శ్రావ్యమైన మెరుగుదల యొక్క ఈ రూపంలో, సంగీతకారుడు రాగం యొక్క మానసిక స్థితిని సృష్టించడానికి పల్లవితో ప్రారంభించి, కూర్పును అనుసరించడానికి పునాది వేస్తాడు. ప్రతి రాగం తానం పల్లవికి కనీసం ఒక రాగంతో సంబంధం ఉంటుంది.పల్లవి అనే పదం ప - పద (పదాలు), ల - లయ (లయ) మరియు వి - విన్యాసం (వైవిధ్యాలు) అనే మూడు అక్షరాల నుండి ఉద్భవించింది . పల్లవి పాశ్చాత్య సంగీతంలో పల్లవికి సమానం . పల్లవి సాధారణంగా ఒక తాళం యొక్క ఒకే లేదా అంతకంటే ఎక్కువ చక్రం(ల)కి సెట్ చేయబడిన ఒక-లైన్ కూర్పు . తాలా సాధారణ నుండి కాంప్లెక్స్ వరకు ఉంటుంది మరియు వివిధ గతిలను కూడా ఉపయోగించుకోవచ్చు.పల్లవికి 2 భాగాలు ఉన్నాయి. పల్లవి యొక్క మొదటి సగం ఆరోహణ గమనిక (పూర్వాంగం) మరియు పల్లవి యొక్క మొదటి సగం ఎక్కువగా తాళం చక్రం యొక్క రెండవ సగం ప్రారంభంలో లేదా తాళం యొక్క చిన్న భాగం ప్రారంభంలో ముగుస్తుంది . ఆరూధి ఆరూఢి అనేది పల్లవిలోని రెండు భాగాల విభజన బిందువు . పల్లవి యొక్క మొదటి సగం మరియు పల్లవి యొక్క రెండవ సగం మధ్య విశ్రాంతి లేదా విశ్రాంతి సమయం అని పిలువబడే ఒక చిన్న విరామం ఉంటుంది , ఇది పూర్వాంగం యొక్క చివరి అక్షరం యొక్క పొడిగింపు మరియు పల్లవి (ఉత్తరంగం) యొక్క రెండవ భాగం ప్రారంభమవుతుంది . .పల్లవికి నిరావల్ అమలు చేయడం ప్రత్యేకమైనది, కృతిలో వలె కాకుండా , సాహిత్యంలో ప్రతి అక్షరం యొక్క స్థానాలను మార్చడానికి కళాకారుడికి అనుమతి లేదు , ఇది పల్లవి యొక్క సహజమైన అందాన్ని తగ్గిస్తుంది. పల్లవిని వివిధ వేగంతో మరియు నాదైలో పాడటం పల్లవి ప్రదర్శనలో ప్రాథమిక శైలి . చాలా సందర్భాలలో పల్లవి చతుష్ర నాదైకి సెట్ చేయబడింది అంటే ప్రతి బీట్ 4 మాత్రాస్ (యూనిట్‌లు) కలిగి ఉంటుంది . కాబట్టి గాయకుడు పల్లవిని 3 వేర్వేరు వేగంతో పాడతారు , ఒక్కో బీట్‌లో ఒకసారి 2 యూనిట్లు (విలోమం) , తర్వాత 4 యూనిట్లు ఆపై ఒక్కో బీట్ (అనులోమం) 8 యూనిట్లు ఉంటాయి . వారు తాళం (ప్రతిలోమం) యొక్క వేగాన్ని కూడా మార్చగలరు మరియు సాహిత్యం యొక్క వేగాన్ని స్థిరంగా ఉంచగలరు. ఇది పూర్తయిన తర్వాత వారు పల్లవిని వేర్వేరు నాదైలలో పాడతారు (ఎక్కువగా తిస్రా నాదై అంటే ప్రతి బీట్ ఇప్పుడు 3 యూనిట్లను కలిగి ఉంటుంది) అంటే పదాలను మరియు పల్లవి యొక్క పొడవును స్థిరంగా ఉంచడం కానీ తాళం యొక్క నాదైని మార్చడం . ఇదంతా పల్లవి మొదలు లేదా ఆరూఢి నుండి చేయవచ్చు. కొంతమంది గాయకులు స్వరప్రస్తారం (అత్యంత సాధారణ అభ్యాసం) ముందు ఈ ప్రదర్శనను చేస్తారు . మరికొందరు స్వరాలు పాడే సమయంలో వేగాన్ని మరియు నాదైని మార్చారు మరియు ఆరూధి స్థానం స్థిరంగా ఉండేలా పల్లవిని పాడతారు .ఈ అంశాలను కవర్ చేసిన తర్వాత, గాయకుడు కల్పనాస్వర దశలో అన్వేషిస్తాడు ,వారు కల్పనాస్వర సమయంలో వివిధ రాగాలను అన్వేషించడం ప్రారంభిస్తారు .సంక్లిష్టమైన మరియు సంక్లిష్టమైన నమూనాలతో మెరుగుపరచగల సంగీతకారుడి సామర్థ్యాన్ని పల్లవి సవాలు చేస్తుంది. మొత్తం వ్యాయామం సాంకేతికంగా మరియు సంగీతపరంగా చాలా డిమాండ్ ఉంది, ఎందుకంటే అన్ని కళాకారుల సంగీత నైపుణ్యం పరీక్షించబడుతుంది. ఇలా ఇంతటి ప్రసాస్త్యం ఉన్న సంగీత ప్రపంచానికి సన్నగిల్లిపోయే రోజులు వచ్చాయని తెలుస్తుంటే సంగీత ప్రియులు తమకు తామే శిక్షించుకుంటున్నారు.అనులోమ విలోమాలు తెలియని అజ్ఞానులు కూడా అంతా నా ఇష్టం అన్నట్లు అవమానకర రీతిలో ఆలాపన చేస్తుంటే ఆవేదన అల్లాడి పోతుంది ఈఅన్యాయం చూసి. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో ఎంతో ప్రీతి కరమైన ప్రేమ పొంగే పాట సువర్ణ సుందరి సినిమాలో ది హాయి హాయిగా అన్న పాటను పాడుతుంటే పాడేవారికి సిగ్గు ఎగ్గు లేక పోయినా పైసల కోసం ఇంత పరువు తక్కువ పనులకు ఒడిగట్టి పాడించేవారికి కూడా కొంకమైన ఇది లేదా అన్న ఆవేదన వ్యక్తమవుతోంది. పాటకు ఇంతటి పరాకాష్ట వచ్చిందా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. పోయే ప్రాణాలను కూడా పాటతో నిలబెట్టినట్లు పెద్దలు చెబుతుంటే విన్నామే కానీ ఈ పాడు లోకం పాటలతో ఉన్న ప్రాణాలను పోయేటట్లు చేస్తున్న వారిని ఏమి చేసినా పాపం లేదన్నది సత్యమా అసత్యమా అనేది పాఠక లోకమే చెప్పాలి.పాటలు పాడవద్దని ఏ పనికిమాలిన వారు అనరు కానీ లోకాన్నే పాటలతో మైమరిపించే స్థాయి నుంచి పచ్చ కాగితాల కోసం పరువు తక్కువ పనులు చేస్తూ పరువు ఉందని పసిబిడ్డల పేరుతో పై లోకం లోకి పాడు పనులు చేసిన వాడి పేరుతో పాటల ప్రపంచాన్ని పావులుగా వాడుకుంటే పైవాడు కూడా చూసి ఊరికే ఉంటాడని అనుకుంటే పెద్ద పొరపాటే అవుతుంది. పైవాడు అంటే ఇక్కడ పాపాలు చేసి పైకి పోయిన వాడు కాదు ఇక్కడ .పై వాడు అంటే ఈ లోకాన్ని చూసే వాడని అర్థం.లాంచి పైజామా వేసుకుని పూటకో వేషం వేసే వారు కూడా తమ పాటల కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఉన్నారని అంటే ఆ పాటే ఇలా పాడేవారిని చూసి ఓర్వలేక పోతుందేమో మరి.ఇలాంటి పాడు లోకం లో పాటకు పట్టాభిషేకం చేసే రోజులు పోయాయని అనుకోవాల్సిందే.

## ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుంది

మొదటిపేజీ తరువాయి

భూములు అమ్ముకోవద్దని సూచించానని అన్నారు. తెలంగాణలో అత్యధిక తలసరి ఆదాయానికి హైదరాబాద్ సంపదే కారణమని వెల్లడించారు. ఆ రోజుల్లో ఐటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని... యువత గ్రామాల నుంచి నగరాలకు వచ్చి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి, ఐటీ రంగంలోకి వచ్చారని తెలిపారు. చదువులో ఆడపిల్లలపై వివక్ష చూపించొద్దని ... ఇప్పుడు ఏ ఐటీ కంపెనీకి వెళ్లినా అమ్మాయిలు కనిపిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం యువకుల కంటే యువతులకే ఎక్కువ ఆదాయం వస్తోందని పేర్కొన్నారు వాస్తవానికి పురుషుల కంటే మహిళలే తెలివైన వాళ్లు... పరిశోధనలు కూడా అదే చెబుతున్నాయని చంద్రబాబు తెలిపారు..2047 నాటికి తెలుగువాళ్లు గొప్పగా ఉండాలనేదే తన లక్ష్యమని చంద్రబాబు అన్నారు. తెలుగు వాళ్లకు ప్రత్యేక గుర్తింపు రావాలన్నారు. తెలుగువాళ్లు అనేక కష్టాలుపడి ఈ స్థాయికి వచ్చారని... ఉక్రెయిన్‌లో సమస్య వచ్చినప్పుడు ప్రవాసాంధ్రులు బాగా పని చేశారని తెలిపారు. ఎక్కడికి వెళ్లినా మన మూలాలు మరిచిపోకూడదన్నరు. ఎంతో పోరాడి మైక్రోసాఫ్ట్ కంపెనీని హైదరాబాద్‌లో పెట్టించానని గుర్తు చేశారు. మన రాష్ట్ర యువతలో నైపుణ్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్న చంద్రబాబు.. ప్రవాసాంధ్రులను ఎలా ప్రోత్సహించాలన్న దిశగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. నిరంతర శ్రమ వల్లే తెలుగువాళ్లు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారని చెప్పారు.ప్రస్తుతం వర్క్ ఫ్రం హోమ్ కల్చర్ వేగంగా పెరుగుతోందని... ఏపీని వర్క్ ఫ్రం హోమ్ హబ్‌గా చేయాలనేది తన లక్ష్యమని చంద్రబాబు తెలిపారు.

## ఫార్మా రంగంలో స్విస్ పెట్టుబడులకు సహకరించండి!

### స్విస్ అంబాసిడర్ మృదుల్ కుమార్ తో సీఎంతో కలిసి మంత్రి లోకేష్ బృందం భేటీ

జ్యూరిచ్/దావోస్: స్విట్జర్లాండ్ లో ఫార్మా పరిశ్రమ వంద బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగి ఉంది, నోవార్టిస్, రోచె, లోన్జా, ఆల్కాన్ వంటి ఔషధ దిగ్గజ కంపెనీల యూనిట్లను ఎపిలో ఏర్పాటుచేసేందుకు మీవంతు సహకారం అందించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. జ్యూరిచ్ లోని హిల్టన్ హోటల్ లో స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మృదుల్ కుమార్ తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలసి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... స్విట్జర్లాండ్‌లోని ఇంజినీరింగ్, ఐటీ, ఫార్మాస్యూటికల్స్, పారామెడికల్ రంగాల్లో 27,300 మంది భారతీయులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విదేశీ పెట్టుబడులకు పూర్తి అనుకూలంగా ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో నూతన పారిశ్రామిక పాలసీలను ప్రకటించారు. మ్యానుఫ్యాక్చరింగ్, టెక్స్ టైల్స్, మిషనరీ, హార్డ్ వేర్ & ఎలక్ట్రానిక్స్,, రైల్ కాంపొనెంట్ మ్యానుఫ్యాక్చరింగ్, ఫార్మా స్యూటికల్స్, వైద్య పరికరాల తయారీ పరిశ్రమల్లో విదేశీ పెట్టుబడులకు పలు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ఎపిలో స్కిల్ యూనవర్సిటీ, ఎఐ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం.

ఇందుకు ఎపి- స్విట్జర్లాండ్ వర్సిటీల నడుమ పరస్పర సహకారాన్ని కోరుకుంటున్నాం. స్విస్ లో యూనివర్సిటీ ఆఫ్ జ్యూరిచ్, యూనివర్సిటీ ఆఫ్ బాసెల్, యూనివర్సిటీ ఆఫ్ బెర్న్, యూనివర్సిటీ ఆఫ్ జెనీవా వంటి ప్రఖ్యాత వర్సిటీలు ఉన్నాయి. వివిధ రంగాల్లో నిపుణుల సేవల కోసం స్విట్జర్లాండ్ వర్క్ ఫ్రం హోం అవకాశాన్ని కల్పిస్తోంది. కాస్ట్ ఎఫిషియన్సీ, టెక్నికల్ స్కిల్ గ్యాప్ ను తగ్గించేందుకు ఎపిలో ప్రత్యేకించి మహిళల ప్రతిభ, నైపుణ్యాలను వినియోగించునే అవకాశం ఉంది. ఇందుకు మీవంతు సహాయ, సహకారాలను అందించాలని మంత్రి లోకేష్ కోరారు. స్విస్ రాయబారి మృదుల్ కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుతం స్విట్జర్లాండ్ కు చెందిన 350కి పైగా కంపెనీలు భారత్ లో తమ యూనిట్లను ఏర్పాటు చేశాయని చెప్పారు. ఇందులో నెస్లే, ఎబిబి, నోవార్టిస్, యుబిఎస్, క్రెడిట్ స్యూస్, ఓసి ఒర్లికాన్, ఎస్టీ మైక్రో ఎలక్ట్రానిక్స్, క్యూన్ ప్లస్ నగెల్, ఫెయిన్ టూల్ వంటి కంపెనీలు ఉన్నాయని తెలిపారు. భారత్ లోని స్విస్ కంపెనీల ద్వారా 1.3లక్షల మంది ఉద్యోగావకాశాలు లభించినట్లు చెప్పారు.

అలాగే భారత్ కు చెందిన టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్ సిఎల్, మహీంద్రా వంటి కంపెనీలు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ సంస్థలు స్విట్జర్లాండ్ లో తమ యూనిట్లను ఏర్పాటు చేశాయని, స్విట్జర్లాండ్ ఎఫ్ డిఐలలో భారత్ కంపెనీల వాటా 4.36శాతంగా ఉందని తెలిపారు. భారత్ లో 2020-21లో 7.3శాతంగా ఉన్న స్విస్ ఎఫ్ డిఐలు... కరోనా, ఇతర కారణాల వల్ల 2023-24 సంవత్సరానికి 1.14శాతానికి తగ్గిపోయాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో స్విస్ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి తమవంతు సహకారాన్ని అందిస్తానని మృదుల్ కుమార్ తెలిపారు. ఈ భేటీలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పరిశ్రమల మంత్రి టిజి భరత్, ఎపిఈడిబి సిఇఓ సాయికాంత్ వర్మ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలని, దీనికోసం సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. సిబ్బంది నియామకం విషయంలో హెచ్చుతగ్గులు లేకుండా, గ్రామ పంచాయతీల్లో సేవలు నిరంతరాయంగా ప్రజలకు అందాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో గ్రామ పంచాయతీల క్లస్టర్ గ్రేడ్ల విభజనపై సమీక్ష చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఆదాయం ఎక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభా తక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉన్న పంచాయతీల్లో జనాభాగా ఎక్కువగా ఉండే పరిస్థితుల్లో పాత క్లస్టర్ వ్యవస్థ వల్ల సిబ్బంది నియామకం విషయంలో తలెత్తుతున్న ఇబ్బందులు ఈ సమీక్షలో ప్రస్తావనకు వచ్చాయి. గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని కొత్త క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానంలో సిబ్బందిని నియమించుకోవడంపై చర్చించారు.. ఈ విధంగా చేయడం వల్ల మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాలు అమలు, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణతో పాటు గ్రామ పంచాయతీల ప్రాథమిక బాధ్యత అయిన తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అంతర్గత రోడ్ల నిర్మాణం, పారిశుధ్య మెరుగుదలకు తగినంత మంది సిబ్బంది ఉంటారని, వీటిపై అధ్యయనం చేసి పంచాయతీల్లో పరిపాలన సులభతరం చేసేందుకు అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమిటీ వేయాలని ఉపముఖ్యమంత్రివర్యులు నిర్ణయించారు. కొత్త క్లస్టర్ల విభజన, గ్రేడ్ల కేటాయింపుపై ప్రభుత్వానికి ఈ కమిటీ సిఫార్సులు చేయనుంది. పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటవుతుంది.. జిల్లా యూనిట్ ప్రాతిపదికన 26 జిల్లాల్లో ఉన్న పంచాయతీల ఆదాయం, జనాభాను ప్రాతిపదికగా తీసుకొని జిల్లా కలెక్టర్లు ఇచ్చే నివేదికలను రాష్ట్ర కమిటీ పరిశీలించిన తర్వాత పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లను ప్రభుత్వానికి నివేదిస్తుంది. గ్రేడ్ల ఆధారంగా పంచాయతీ, సచివాలయ సిబ్బందిని పంపిణీ చేయడానికి మార్గదర్శకాలను రూపొందిస్తారు.

## ఎపిలో వరల్డ్ క్లాస్ పిజిఎ గోల్ఫ్ సిటీ ఏర్పాటు!

దావోస్/జ్యూరిచ్: ఆంధ్రప్రదేశ్ లో ప్రొఫెషనల్ గోల్ఫ్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా (PGA) - ప్రామాణిక గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్... స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ప్రతినిధులను కోరారు. వరల్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు జ్యూరిచ్ వెళ్లిన మంత్రి లోకేష్ తో స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు స్ట్రాటజిక్ గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫణి శ్రీపాద మాట్లాడుతూ... ప్రతిపాదిత ప్రపంచ స్థాయి గోల్ఫ్ సిటీని ఎపిలో ఏర్పాటైతే రాష్ట్రంలో పర్యాటకంతోపాటు ఆర్థికాభివృద్ధి చెందడమేగాక ప్రపంచ క్రీడా గమ్యస్థానంగా ఎపి మారుతుందని అన్నారు. ప్రధాన నగరాల్లో ప్రణాళికాబద్ధమైన PGA-బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించేందుకు భారతీయ కంపెనీలతో తాము భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. 2007లో స్థాపితమైన స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ఉడ్స్ శంషాబాద్ ప్రాజెక్టులో 153వృక్షజాతులకు చెందిన 4.5లక్షల చెట్లతో అతిపెద్ద మియావాకీ ఫారెస్టును సృష్టించిందని తెలిపారు. పర్యావరణ సహిత లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్టలలో తమ సంస్థ ప్రత్యేకత కలిగి ఉందని చెప్పారు. శంషాబాద్ ప్రాజెక్ట్ విస్తరణ, గోవా వుడ్స్ ప్రాజెక్ట్, PGA-బ్రాండెడ్ గోల్ఫ్ సిటీ ఏర్పాటు తమ సంస్థ భవిష్యత్ లక్ష్యాలుగా వారు వివరించారు. తాము పిజిఎ కొలాబరేషన్ తో గోల్ఫ్ సిటీ ఏర్పాటు చేస్తున్నందున ఆ సంస్థ గోల్ఫ్ నిపుణులను ధృవీకరించడమేగాక ప్రధాన టోర్నమెంట్లను నిర్వహిస్తుందని తెలిపారు. పిజిఎకు ప్రపంచవ్యాప్తంగా 14 దేశాలలో 17 బ్రాండెడ్ ప్రాపర్టీలు ఉన్నాయి. దాదాపు 29వేల మంది సభ్యులను కలిగి ఉండగా, వారు 60 దేశాలలో గోల్ఫ్ పరిశ్రమలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ... ఎపి రాజధాని అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచస్థాయి నగరం రూపుదిద్దుకుంటోందని తెలిపారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలుచేయడమేగాక దేశంలోని మరేరాష్ట్రంలో లేనివిధంగా ప్రోత్సహకాలను అందజేస్తోందని చెప్పారు. పూర్తిస్థాయి బ్లూప్రింట్ తో వస్తే 15రోజుల్లో ఎపి ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు అన్ని అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు.

## ఎపిలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డి కేంద్ర్రాలు ఏర్పాటు చేయండి

### -స్విస్ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి బృందం భేటీ!

### -పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల వాతావరణం: మంత్రి లోకేష్

జ్యూరిచ్:ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రతినిధి బృందం జ్యూరిచ్ లోని హిల్టన్ హోటల్ లో స్విస్ పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఏడునెలల క్రితం ఏర్పాటైన ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను అమలు చేస్తోందని తెలిపారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా పారిశ్రామికప్రోత్సహకాలు అందజేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటుచేసే సంస్థలకు 15రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసిందని చెప్పరు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూలమైన వాతావరణం నెలకొని ఉందని, 1053 కి.మీ.ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ, విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయని చెప్పారు. మరో ఏడాదిన్నరలో భోగాపురం, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఎపిలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డి కేంద్రాలు, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ప్రెసిషన్ ఇన్ స్ట్రుమెంట్స్ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డీప్ టెక్ రంగాల్లో అధునాతన ఆవిష్కరణల కోసం ఎపి విశ్వవిద్యాలయాలతో కలసి స్విస్ పరిశోధన సంస్థలు కలసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఎపిలో స్టార్టప్ లను ప్రోత్సహించడం, సాంకేతికత బదిలీల కోసం ఇన్నోవేషన్ హబ్, ఇంక్యుబేటర్లు ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో స్విస్ వెకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ మోడల్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేసి ఎపి యువతలో నైపుణ్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. పూణేలో గెబిరిట్ తరహాలో ప్లంబింగ్ ల్యాబ్‌లు, శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్విట్జర్లాండ్ లో భారత రాయబారి మృదుల్ కుమార్, స్విస్ మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ (SWISSMEM) సెక్రటరీ జనరల్ రావోల్ కెల్లర్, ఒర్లికాన్ సిఇఓ మార్కస్ టకే, యాంగిస్ట్ ఫిస్టర్ సిఇఓ ఎరిక్ షెమిద్, స్విస్ టెక్స్ టైల్స్ ఎకనమిక్ అండ్ ఎక్సటర్నల్ ఎఫైర్స్ హెడ్ బోజర్న్ వాండర్ క్రోన్, హెచ్ ఎస్ బిసి సిఇఓ స్టీవెన్ క్లెన్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎపి పరిశ్రమల మంత్రి టిజి భరత్, ఎపిఈడిబి సిఇఓ సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ కు డిప్యూటీ సిఎం.. నోరు మెదపొద్దన్న టిడిపి అధిష్టానం ..

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మంత్రి నారా లోకేశ్ ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం చేయాలన్న నాయకుల డిమాండ్లపై తెలుగు దేశం పార్టీ అలర్ట్ అయ్యింది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో నేతల వ్యక్తిగత అభిప్రాయాలను పార్టీపై రుద్దొద్దని సొంత పార్టీ నాయకులను హెచ్చరించింది. ఈమేరకు సోమవారం కీలక ఆదేశాలు ఇచ్చింది. నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని ఎవరూ బహిరంగంగా మాట్లాడొద్దని తేల్చిచెప్పింది. ప్రభుత్వంలో ఎలాంటి నిర్ణయాలైనా కూటమి నాయకులు చర్చించి ఐక్యంగా నిర్ణయం తీసుకుంటారని వెల్లడించింది.చంద్రబాబు నాయుడు సమక్షంలోనే కడప జిల్లా మైదుకూరులో ఆ జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత లోకేశ్ ను ప్రమోట్ చేయాలని పార్టీ నాయకులు పలువురు కోరుతూ వస్తున్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సహా పలువురు నాయకులు తమ మనసులోని మాట ఇదేనని చెప్పారు. ఈ నేపథ్యంలో టీడీపీ హైకమాండ్ లోకేశ్ కు డిప్యూటీపై ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశాలు ఇచ్చింది.

ప్రజాభూమి



# వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం!

**- జెవిస్ మృతి తీరని లోటు - మనోధైర్యంతో ఉండండి**

**- కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**





ప్రజాభూమి, హిందూపురం

సీనియర్ రాజకీయ నేత, హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జెఇ వెంకట స్వామి మృతి చాలా బాధ కలిగిస్తోందని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విచారం వ్యక్తం చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాల ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వెంకట స్వామికి స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా నియమించగా రోగులకు ఎన్నో సేవలను కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఇటు ప్రభుత్వ తోడ్పాటు తోను ... అటు వివిధ వర్గాల సహకారం తీసుకొని రాష్ట్రంలోనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు. ఆయన హయాంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి ఉత్తమ అవార్డులు కూడా దక్కాయన్నారు. వెంకటస్వామి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు. ట్రస్టు ద్వారా విద్యాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా సాదు శెట్టి సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. ఏ విషయంలోనైనా రాజీ పడకుండా ధైర్యంగా ముందుకెళ్లి పేదల సంక్షేమానికి వెంకట స్వామి కృషి చేశారని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకట స్వామి కుమారులు జేవి అనిల్ కుమార్, వేణుగోపాల్ లు కూడా మనోధైర్యంగా మెలిగి సామాజిక సేవా కార్యక్రమాలకు తోడ్పాటు నివ్వాలన్నారు. జెఇ వెంకటస్వామి కుటుంబానికి తాను అన్ని విధాల అండగా ఉంటానన్నారు.

## ఆర్టీసీ వారి సహకారంతో వ్యవసాయ కూలీలకు బస్సులను ఏర్పాటు చేసిన సీఐ పి. సుబ్బారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ వారి ఆదేశాల7 మేరకు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు ఉదయం పట్టణ పోలీస్ స్టేషన్ నందు వినూత్న ప్రయత్నం చేశారు. ప్రధానంగా మిర్చి కోతలకు వెళ్లే వ్యవసాయ మహిళా కూలీలకు సరైన మార్గంలో ఆటోలకు ప్రత్యామ్నాయంగా బస్సులను ఏర్పాటు చేసి మహిళా రైతు కూలీలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలని మార్కాపురం వెహికల్ ఇన్స్పెక్టర్, మరియు ఆర్టీసీ డిపో మేనేజర్ నీ కోరారు. అనంతరం సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ అధికారులు మిర్చి కోతలకు వెళ్లే వ్యవసాయ మహిళా కూలీలకు సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో బస్సులను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రధానంగా కంభం రోడ్ లోని శ్రీనివాస టాకీస్ వద్ద, మరియు ఎస్ వీ కే పి కళాశాల రోడ్డులో గల రాఘవేంద్ర ఫర్నిచర్ షాప్ వద్ద, అలాగే పూల సుబ్బయ్య కాలనీ వద్ద ,మరియు నికరంపల్లి, పెద్ద నాగులవరం ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు మిర్చి కోతలు అయిపోయిన తర్వాత మరలా తిరిగి మహిళా కూలీలను సాయంత్రం బస్సులలో ఎక్కించుకొని వారి గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పీ. సుబ్బారావు తెలిపారు. కాగా ఆటో డ్రైవర్లకు పరిమితికి మించి రైతు కూలీలను ఎక్కించుకుంటే రోడ్డు ప్రమాదాలు జరిగి మరణాలు సంభవిస్తాయని తెలుపుతూ, రోడ్డు ప్రమాదాలకు కారణం కావద్దని ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు సైదుబాబు, డాక్టర్ రాజమోహన్ రావు, గ్రామీణ ఎస్సై అంకమ్మరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడ ఆర్టీసీ డిపో సందర్శించిన రాష్ట్ర డీజీపీ.ద్వారకా తిరుమలరావు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు సోమవారం కాకినాడ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన డిపో పరిసరాలను పరిశీలించి గ్యారేజ్ లో ఏర్పాటుచేసిన సిబ్బంది యొక్క సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్స్ ఎన్ జె రావు, వి ఎన్ మూర్తి కి ప్రశంసా పత్రాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గొల్ల విజయ రత్నం, కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు, కాకినాడ డిపో మేనేజర్ ఎం యు వి మనోహర్, అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ కే ప్రభాకర్ రావు, డిపిటిఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్ కే యం భాష, పి ఆర్వో సిహెచ్ వెంకట్ రాజు, పాల్గొన్నారు.

## తన ఇంటికి పోయే దారి మార్గం కోసం అడిగినందుకు దాడి చేశారు.

## ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదికలో బాధితుడు ఫిర్యాదు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



తన ఇంటికి పోయే దారిమార్గం కోసం అడిగిన తనపై ఇష్టానుసారం దాడికి దిగిన దోషులను శిక్షించాలని పాతర్లగడ్డ గ్రామానికి చెందిన చాపల నాగభూషణం పిర్యాదు చేశారు. సోమవారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'లో బాధితుడు చాపల నాగభూషణం జాయింట్ కలెక్టర్ రాహూల్ మీనా కు వినతిపత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా నాగభూషణం మీడియాతో మాట్లాడుతూ 1995 సంవత్సరంలో కరప మండలం పాతర్లగడ్డ గ్రామంలో తాను కొంత స్థలాన్ని కొనుగోలుచేయడం జరిగిందని, తరువాత కొంతకాలానికి దానిలో కొంత స్థలాన్ని పొన్నాడ సత్యవతి అనే మహిళకు విక్రయించడం జరిగిందని, దస్తావేజులు వ్రాసుకున్నపుడు 5 అడుగుల వెడల్పు గల స్థలాన్ని దారిమార్గంగా వదిలిపెట్టే విధంగా క్లుప్తంగా వ్రాయించుకోవడం జరిగిందని, ఆ క్రమంలో ఆమె ఆ స్థలంలో దారిమార్గం వదలకుండా ఇంటిని నిర్మించి ముత్యాల సత్యనారాయణమ్మ కు విక్రయించడం జరిగిందని, దారిమర్గం నిమిత్తం సదరు స్థలంలో తూరలు వేసుకోగా ముత్యాల సత్యనారాయణమ్మ కొంతమంది వ్యక్తులను తీసుకునివచ్చి తూరలు తొలగించి, తన పై దాడికి వచ్చి కులం పేరుతో కించపరిచే విధంగా దూషించడం జరిగిందని వాపోయారు. ముత్యాల సత్యనారాయణమ్మ తనను నిత్యం బెదిరిస్తూ ఆ మార్గాన్ని ఉపయోగిస్తే నా అంతు చూస్తానని బెదిరిస్తున్నదని తెలిపారు. సదరు మహిళ ఇంటివద్ద బెల్ట్ షాపు నిర్వహిస్తూ సారాయి విక్రయిస్తుందని, ఈమె పై ఇప్పటికే పలు కేసులు ఉన్నాయని, మరల తనను ఈ విధంగా హింసిస్తుందని ఫిర్యాదుచేయగా ఎవరూ పట్టించుకోవడం లేదని, కావునా ఉన్నతాధికారులు జోక్యంచేసుకుని సదరు దస్తావేజులు పరిశీలించి తమక న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తనపై దాడి చేసిన ముత్యాల సత్యనారాయణమ్మ మరియు వారి అనుచరుల నుండి తనకు ప్రాణరక్షణ కల్పించి అదేదారిలో రోడ్డు వేసుకునే విధంగా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# "కుష్టు" వ్యాధిని సమూలంగా నిర్మూలిద్దాం..

**- వ్యాధి నిర్ధారణ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి.**
**- జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు జిల్లాలో కుష్టు వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని "కుష్టు" వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. జిల్లా కుష్టు నివారణ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కుష్టు వ్యాధి పరీక్షలకు సంబంధించిన వాల్ పోస్టర్లను పోస్టర్లను, కరపత్రాలను సోమవారం స్థానిక శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వ పరంగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న రోగులను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య సహాయం అందించగలిగితే వ్యాధిని త్వరితగతిన నివారించవచ్చు నన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు జనవరి 20వ తేది నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, చెవులు, వీపు, ఎదపై నొప్పి లేని బొడిపెలు, కనుబొమ్మలు రెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడక పోవడం, ముక్కు దిబ్బడ, ముక్కు నుండి రక్తం కారడం, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు, అరికాళ్ళు, అరిచేతులలో స్పర్శ కోల్పోవడం, చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించలేక పోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, చేతివేళ్ళు, కాళ్ళ వేళ్ళు వంకర్లు తిరగడం వంటి లక్షణాలు కలిగిన వారిని గుర్తించి వారికి సమీపంలోని వైద్య ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుంద న్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కుష్టు వ్యాధి గ్రస్తులకు ఆరోగ్య కేంద్రాలలోని ఆరోగ్య కార్యకర్త వద్ద యండిటి మందులను అందుబాటులో ఉంచి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వ్యాధి లక్షణలు ఉన్న వారు సద్వినియోగం చేసుకుని కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలన్నారు. జిల్లా కుష్టు నివారణ అధికారిణి డా. ఉషారాణి మాట్లాడుతూ జిల్లాలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నా మన్నారు. ఆశ వర్కర్లు, మేల్ వాలంటీర్లు, ప్రతి ఇంటిని సందర్శించి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి ఎఎన్ఎంలకు తెలియజేయడం జరుగుతుం దన్నారు. లక్షణాలు ఉన్న వారి డేటాను ప్రత్యేక యాప్ ద్వారా వైద్య అధికారులకు అందజేస్తారన్నారు. వైద్యాధికారులు లక్షణాలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి కుష్టు వ్యాధి నిర్ధారణ అయితే వ్యాధి తీవ్రతను బట్టి 6 నెల నుండి 12 నెలల వరకు ప్రతి నెల మందులను వైద్య సేవలను వ్యాధిగ్రస్తులకు ఉచితంగా అందజేయడం జరుగుతుంద న్నారు. జిల్లాలో ఇప్పటివరకు 54 లెప్రసీ కేసులను గుర్తించడం జరిగిందని వారికి ప్రాధమిక ఆరోగ్య కేంద్రా ద్వారా వైద్య సేవలు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. పోస్టర్లు, కరపత్రాల విడుదల కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మి నరసింహం, జిల్లా కుష్టు ఎయిడ్స్ టి.బి నివారణ అధికారిణి డా. జె. ఉషారాణి, డియంఅండ్హెచ్వో యం. సుహాసిని, డిఆర్డిఏ పిటి కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత చాటి చెప్పేలా గణతంత్ర వేడుకల ఏర్పాట్లు..

**76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేలా ప్రాంగణాన్ని తీర్చిదిద్ధాలి.. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సిపి పి. రాజేశేఖర్‌బాబు.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



జాతీయ సమైక్యత చాటి చెప్పేలా గణతంత్ర వేడుకలను నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సిపి బి. రాజేశేఖర్‌బాబు తెలిపారు.

ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న 76వ గణతంత్ర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సిపి పి. రాజేశేఖర్‌బాబులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత ఉట్టిపడే విధంగా వేడకలకు ఏర్పాట్లు పూర్తి చేసి పరేడ్‌కు సిద్ధంగా ఉంచాలన్నారు. గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పతాకావిష్కరణ చేస్తారన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు, మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, వివిధ కార్పొరేషన్ చెైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొనే గణతంత్ర వేడుకలకు తగిన విధంగా ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రధాన వేదిక, వివిఐపి, విఐపి గ్యాలరీలలో ప్రోటోకాల్ అనుసరించి సిటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వేడకలను వీక్షించేందుకు విచ్చేసే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రాంగణాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు కలెక్టర్ సూచించారు. గణతంత్ర వేడుకలలో పాల్గొనే కంటెంజెట్ విభాగాల ప్రదర్శనలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిని చాటేలా వివిధ శాఖల అలంకృత శఖటాలను ముందుగానే సిద్దం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. వేడుకల విశేషాలను ఎప్పటికప్పుడు అందించే వాఖ్యాతలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బాక్సును కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా జనరేటర్లను అందుబాటులో ఉంచాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య సిబ్బందితో మెడికల్ క్యాంపును, అంబులెన్సులను సిద్దంగా ఉంచాలన్నారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న గణతంత్ర వేడుకలను విజయవంతం చేయడంలో అధికారులు ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధతో ఎటువంటి లోటు పాట్లకు తావులేకుండా శాఖల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సూచించారు. న ౧ ౦ పోలీస్ కమీషనర్ పి. రాజశేఖర్ బాబు మట్లాడుతూ వేడుకలలో పాల్గొనేందుకు విచ్చేసే విఐపి వాహనాలకు ప్రత్యేక ప్రాక్సిమేట్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్న ఇందిరాగాంధీ స్టేడియంతో పాటు పరిసరాల ప్రాంతాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు వేడుకల రిహార్సల్స్ నిర్వహించి ఫుల్ డ్రస్ రిహార్సల్స్‌తో పరేడ్‌ను సిద్దంగా ఉంచలాన్నారు. వివిఐపి, విఐపిలు ఇతర ప్రజా ప్రతినిధులకు కేటాయించిన ప్రత్యేక సీట్లలో ఆసీనులయ్యేలా మార్గదర్శకాలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల్లో ఆర్మీ కంటెంజెంట్ రాష్ట్ర పోలీస్ బెటాలియన్స్, ఎన్‌సిసి స్కౌట్ అండ్ గైడ్స్, పోలీస్ బ్యాండ్ వంటి విభాగాలు కవాతులో పాల్గొంటారన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని నగర పోలీస్ కమీషనర్ పి. రాజశేఖర్ బాబు తెలిపారు.

ఏర్పాట్ల పరిశీలనలో డిసిపి గౌతమిషాలీ, విజయవాడ ఆర్‌డివో చైతన్య, ముఖ్యమంత్రి భద్రత అధికారులు, రాజ్‌భవన్ అధికారులు పోలీస్,ఆర్‌అండ్‌బి, ఐఅండ్‌పిఆర్, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్ విద్యా, వైద్య తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# రక్తహీనత రావడానికి కారణం ఏమిటి

## పిల్లలకు రక్తహీనత రాకుండా మార్గాలు రక్తం పెంచుకోవడానికి ఏమి తినాలి?

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



రక్తహీనత రావడానికి కారణం ఏమిటి, పిల్లలకు రక్తహీనత రాకుండా మార్గాలు, రక్తం పెంచుకోవడానికి ఏమి తినాలి. ఇలాంటి సందేహాలు నేటి ఆధునిక కాలంలో చాలా మందికి వుంటాయి. ఈ తరుణంలో వీటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు తెలుసుకుందామా.... మన శరీరంలో పోషకాలు, ఆక్సిజన్ ప్రతీ కణానికి సరిగ్గా అందడం లో రక్తం పాత్ర ముఖ్యమైనది. సరైన ఆరోగ్యం కోసం తగినంత రక్తం శరీరంలో ఉండాల్సిన అవసరం ఉంది, ఒకవేళ రక్తం లోపిస్తే ఆ కండిషన్ ని అనేమియా అంటారు. రక్తం సరిగ్గా ఉండటానికి సరైన ఆహారాలు తినటం ఎంత ముఖ్యమో ప్రాసెస్డ్ ఆహారాలు, కృత్రిమ షుగర్స్ గల ఆహారాలు తగ్గించడం కూడా అంతే ముఖ్యం. ఇక రక్తం

### శరీరానికి రక్తం ఇచ్చే పదార్థాలు

ఐరన్ అనేది ఎర్ర రక్త కణాలలోని హిమోగ్లోబిన్‌లో కనిపించే ఒక ఖనిజం. హిమోగ్లోబిన్ ఆక్సిజన్‌ను శరీరంలోని అన్ని భాగాలకు చేరవేస్తుంది. శరీరంలో ఐరన్ లోపం ఉన్నప్పుడు, ఎర్ర రక్త కణాలు సరిగా ఉత్పత్తి కావు,

### ఐరన్ మూలం గుడ్లు,

మాంసం, చేపలు, టోఫు, పప్పులు, చిక్కుళ్ళు, ఆకుకూరలు,

విటమిన్ బి12 అనేది ఒక విటమిన్, ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరం. విటమిన్ బి12 లోపం ఉన్నప్పుడు, ఎర్ర రక్త కణాలు సరిగా పనిచేయలేవు,

### విటమిన్‌బి 12 మూలం

మాంసం, చేపలు, పాలు, పాల ఉత్పత్తులు, గుడ్లు. ఫోలిక్ యాసిడ్ అనేది ఒక విటమిన్, ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా అవసరం. ఫోలిక్ యాసిడ్ లోపం ఉన్నప్పుడు, ఎర్ర రక్త కణాలు సరిగా పెరగలేవు,

ఫోలిక్ యాసిడ్ మూలం

గుడ్లు, మాంసం, చేపలు, ఆకుకూరలు, బీన్స్, చిక్కుళ్ళు %వి% ప్రోటీన్లు అనేవి శరీరం యొక్క నిర్మాణాత్మక భాగాలు. ప్రోటీన్లు ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా అవసరం.

### ప్రోటీన్ల మూలం

మాంసం, చేపలు, పాలు, పాల ఉత్పత్తులు, పప్పులు, చిక్కుళ్ళు, ధాన్యాలు

సరయిన నిద్ర వైద్య నిలయం సలహాలు

శరీరంలో రక్కం పెరగడానికి తినాల్సిన ఐదు ముఖ్యమైన ఆహారాలు

1. ఆకుకూరలు

పాలకూర మరియు కేల్ వంటి ఆకుకూరల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది, ఈ ఐరన్ మన రక్తం లోని హిమోగ్లోబిన్ ఉత్పత్తిలో ముఖ్యమైనది. ఆకు కూరల్లాంటి ఐరన్ రిచ్ ఫుడ్స్ తినడం వల్ల రక్తం పెరిగి అనేమియా వంటి సమస్య రాకుండా ఉంటుంది.

2. చిక్కుళ్ళు మరియు పప్పు దినుసులు

చిక్కుళ్ళు మరియు పప్పు దినుసుల్లో కూడా ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఉన్న ప్లాంట్ బేస్డ్ ఐరన్ బ్లడ్ పెరగడానికి సహాయపడాలంటే వీటితో పాటు విటమిన్ సి అధికంగా ఉన్న ఫుడ్స్ కూడా తీసుకోవాలి. అలాగే వీటిలో ఫోలియేట్ మరియు విటమిన్ బి6 కూడా ఉండటం వల్ల రక్తం తయారవ్వటానికి ఇవి బాగా హెల్ప్ చేస్తాయి.

3. నట్స్ మరియు సీడ్స్

బాదం, గుమ్మడి గింజలు, సన్ఫ్లవర్ గింజలు వంటి నట్స్ మరియు సీడ్స్ లో ఫోలియేట్, ఐరన్ మరియు విటమిన్ ఈ ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్ ఈ అనేది ఎర్ర రక్తకణాలు డ్యామేజ్ అవ్వకుండా కాపాడుతుంది. అలాగే ఐరన్ మరియు ఫోలియేట్ కూడా రక్తం పెరగడానికి సహాయపడతాయి.

4. బీట్ రూట్

ఇక బీట్ రూట్స్ లో ఐరన్ మరియు విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. అందుకని మన శరీరం లో బ్లడ్ లెవల్స్ పెరగడానికి ఇది సహాయపడుతుంది. అలాగే ఈ బీట్ రూట్స్ లో ఉండే నైట్రేట్స్ రక్త ప్రసరణ సవ్యంగా జరగడానికి అలాగే రక్తంలో ఆక్సిజన్ సరిగ్గా ఉండటానికి సహాయపడతాయి.

5. సిట్రస్ పండ్లు

నారింజ పళ్ళు, ద్రాక్ష, నిమ్మకాయాలు వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి అనేది మన శరీరంలో రక్తం పెరగడానికి అవసరం అయ్యే ఐరన్ అబ్జర్బ్ అవ్వడానికి సహాయపడుతుంది. అందుకనే ఐరన్ రిచ్ ఫుడ్స్ తో పాటు ఈ సిట్రస్ పండ్లు కూడా తీసుకోవటం మంచిది.

# రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తిస్తున్నాం

## గిరిజన యువతి యువకులకు అధిక ప్రాధాన్యత గిరిజన చైర్మన్ - శంకర్రావు

ప్రజా భూమి ప్రతినిధి, పోలవరం



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలను ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిందని వాటిని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంతో గాను గిరిజన కమిటీ పర్యటన చేస్తున్నట్లు గిరిజన కమిటీ చైర్మన్ డి వి జి శంకర్రావు అన్నారు. నేడు జాతీయ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ సందర్శనం వచ్చిన గిరిజన కమిషన్ చైర్మన్ డి వి జి శంకరరావు , గిరిజన కమిషన్ మెంబెర్స్ కు పోలవరం శాసన సభ్యులు చిర్రి. బాలరాజు పువ్వులగుచ్ఛం తో స్వాగతం పలికారు. విజిట్ ముఖ్య ఉద్దేశం టూరిజం పొటాన్షియల్ పెంచడం కొరకే అని కమిషన్ చైర్మన్ తెలియపరిచారు. ఎప్పుడూ పోలవరం నియోజకవర్గం అభివృద్ధి కే కృషిచేస్తున్న శాసనసభ్యులు చిర్రి బాలరాజు టూరిజం డెవల్మెంట్ చేయడం వల్ల ఇక్కడ ప్రజలకు న్యాయం చేసినవారు అవుతారన గిరిజన కమిషన్ చైర్మన్ ని కోరారు అని చెప్పారు. మాతరుపు పూర్తి మద్దతు ఉంటుందని, కొంచెం మనస్సు పెట్టి మన గిరిజన ప్రాంతాల అభివృద్ధి లో సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం డీఎస్పీ సాయి ప్రశాంత్ , సీఐ , పోలవరం మండల అధ్యకులు గునిపర్తి చిన్ని , పవన్ కుమార్ , మండల నాయకులు ఏవి, రాము , ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి: సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రవి

ప్రజాభూమి,టి.నరసాపురం.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులు కాలరాస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రవి విమర్శించారు. మండల కేంద్రమైన టి. నరసాపురం పాత పెట్రోల్ బంక్ ఎదురుగా సోమవారం సిపిఎం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజా సంఘాల కార్యాలయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రవి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మండలంలో సిఐటియు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం ఐద్వా, కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, బాలల సంఘాలకు అనుబంధంగా కార్యాలయం పనిచేస్తుందన్నారు. ప్రజా సంఘాల పోరాటాలకు కేంద్ర బిందువుగా కార్యాలయం పనిచేస్తుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు ప్రజా సంఘాల దృష్టి కి తీసుకు రావాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులు కాల రాస్తున్నాయని మండిపడ్డారు. కార్మిక హక్కును కాపాడుకోవడానికి మండలంలో జరుగుతున్న భూ పోరాటాలకు కేంద్రంగా ప్రజా సంఘాల కార్యాలయం ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో మండలంలో ప్రజా సమస్యలు, కార్మికుల హక్కులు కోసం, భూపోరాటాలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు టి మాణిక్యం, నాయకులు అనుమోలు మురళి, సీతారామయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కే. విజయలక్ష్మి, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మడకం సుధారాణి, మడకం కుమారి, బరగడ కుమారి, జి వెంకట్రావు, సోయం భవాని తదితరులు పాల్గొన్నారు.

# కాళ్లకూరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నదానానికి రూ.1,00,160 విరాళం

ప్రజా భూమి భీమవరం



స్వయంభూః కాళ్ళకూరు శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం. నందు శాశ్వత అన్నదానం పథకానికి సోమవారంఆకివీడు వాస్తవ్యులు మామిడి. నాగ ఆంజనేయరావు, కొండా కనకరత్నం దంపతులు మరియు వారి కుమారులు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎం .అరుణ్ కుమార్ కి 1,00,160/-(ఒక లక్ష నూట అరవై రూపాయలు) విరాళం అందజేయడం జరిగినది. దాతలకు స్వామివారి తీర్థప్రసాదములు అందించి సత్కరించి వారిని అభినందించడం జరిగింది.

# రేపు కాళ్ళకూరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు.



ప్రజా భూమి భీమవరం

స్వయంభూః కాళ్ళకూరు శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం.లో బుధవారం ఉదయం గం 09-00 నుండి దేవాదాయ ధర్మదాయ శాఖ భీమవరం తనిఖీదారు మరియు గ్రామస్తులు, భక్తులు సమక్షమున శ్రీ స్వామివారి హుండీలు తెరిచి లెక్కించబడునని కార్యనిర్వహణ అధికారి ఎం . అరుణ్ కుమార్ సోమవారం తెలిపారు.

# వడ్డీ కుల సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



మండల కేంద్రం వి.ఆర్ పురం గ్రామంలో వడ్డీ కుల సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను, ఆసంఘం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం కె.వి.ఆర్ మెమోరియల్ డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వడ్డీ కుల సోదరులు కుల సీనియర్లు, అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రానున్న కాలంలో వడ్డీల ఐక్యవేదిక సమక్షంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని, వడ్డీల ఐక్యత వర్ధిల్లాలని, నినాదాలు చేసి త్వరలో మండల మరియు గ్రామాల వారీగా వడ్డీ కుల సంఘాల ఏర్పాటు చేస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రేవు పెద్ద వెంకటేశ్వర్లు, ముత్యాల రామారావు, ముత్యాల మల్లికార్జున రావు, ముత్యాల వర ప్రసాద్, పెట్ట భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ జె డి

ప్రజాభూమి, పులివెందుల

కడప ఆర్ జె డి గా బాధ్యతలు చేపట్టిన శ్యాముల్ సోమవారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని పులివెందుల పట్టణంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాలల సమస్యల ను ఆయనకు వివరించారు.

# నేడు ప్రెస్ క్లబ్ లో నందినేని దేవప్రసాద్ సంస్కరణ సభ

ప్రజాభూమి, అనంతపురము

ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ పెద్దాయన నందినేని దేవప్రసాద్ సంస్కరణ సభ మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రెస్క్లబ్ నందు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ప్రెస్ క్లబ్ కమిటీ నిర్వాహకులు తెలిపారు. నగరంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టులు, ఫోటో అండ్ వీడియో జర్నలిస్టులు, ఆత్మీయులు అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరై సంతాప సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

# రైతులను పట్టించుకోని బ్యాంక్ అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి, తడికలపూడి



రైతులను బ్యాంక్ అధికారులు పట్టించుకోకపోవడం చేత తీవ్ర నిరసన తెలుపుతూ తమ ఖాతాలను వేరే బ్యాంకుకు వెళ్లిస్తానంటూ ఎస్బిఐ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామం లో చుట్టుపక్క గ్రామాలకు చెందిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తడికలపూడి బ్రాంచ్ వినియోగదారులు తాము సుమారు గత 45 సంవత్సరాల నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తడికలపూడి బ్రాంచ్ నందు ఖాతాలు మాకు ఎలాంటి లావాదేవీలైన ఈ బ్యాంకు నుండే కొనసాగిస్తున్నాము. డిపాజిట్లు వ్యవసాయ రుణాలు అన్నీ కూడా ఈ బ్యాంకు లోనే నిర్వహిస్తున్నాము కొత్త సంవత్సరం కొత్తగా వచ్చిన బ్యాంక్ మేనేజర్ బ్యాంక్ ఖాతాదారులకు దురుసుగా తో సమాధానం చెప్తున్నారు అని ఆందోళన చేపట్టారు . నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు అడుగుదామని క్యాబిన్ కు వెళ్ళితే ఎలాంటి సమాధానం చెప్పడం లేదు,అంతేకాకుండా ముందు బయటకు పోండి అని నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారుఅని ఆవేదన వ్యక్తం చేశారు. గత 32 సంవత్సరాలు నుండి ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ సాగు చేయుచున్నాము మా రైతులందరికీ ఎఫ్ ఎఫ్ బి అగ్రిమెంట్ మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో రుణాలు ఇచ్చియున్నారు. మా తాలూకా సొమ్ము తీసుకునుటకు బ్యాంకుకు వెళ్లినప్పుడు ఇంత సొమ్ము మీ అకౌంట్లోకి మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారు. పామాయిల్ పై వచ్చిన సొమ్ము నీ ఖాతాలోకి ఎక్కువ సొమ్ము రాకూడదు అట్లా వచ్చిన యెడల మీ అకౌంట్ రద్దు చేసుకొని పోండి అని వాళ్ల ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఇలాగ రైతులకు ఖాతాదారులకు మేనేజర్ సరేనా సమాధానం చెప్ప కుండా అవహేళ న చేస్తూ మాట్లా డుతున్నారు. ఇలాగైతే స్టేట్ బ్యాంక్ నందు ఉన్న ఖాతాదారులు మరియు రైతులందరూ కూడా తమ డిపాజిట్లను వేరే బ్యాంకులలో జమ చేసుకుంటామని ఈరోజు తడికలపూడి ఎస్బిఐ స్టేట్ బ్యాంక్ నందు నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఖాతాలో ఉండవలసిన దానికన్నా అధికంగా ఉండడం చేత మేనేజర్ ఈ విధంగా వ్యాఖ్యానించారని పలువురు వాపోతున్నారు. ఒకరిద్దరు అధిక మొత్తంలో బ్యాంకులో పొదుపు ఖాతాలో ఉండడం వల్ల మిగిలిన వారు ఇబ్బంది పడుతున్నారు అంటూ పలువురు వాపోయారు. ఈడుపుగంటి కిషోర్, గూడూరు ప్రసాద్ ( ఇంజనీరింగ్ ప్రసాద్) మాజీ పంచాయతీ సర్పంచ్ మెరుగు సుందర్రావు, హనుమంతరావు, వెర్రు శీను, బోట్ల రాజు, రైతులందరూ కూడా ఖాతాదారులు బ్యాంక్ మేనేజర్ పై నిరసన వ్యక్తం చేశారు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని లేకుంటే తమ ఖాతాలోని డిపాజిట్లను వేరే బ్యాంకులకు తరలిస్తామని ఖాతాదారులు అన్నారు.

# స్పష్టమైన సమాచారం అందించాలి

**- ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా**
**అనంతపురము జిల్లాలో ఏకసభ్య కమిషన్ పర్యటన**
**- ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా అధికారులతో సమావేశం**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ (వన్ మ్యాన్ కమిషన్ ఆన్ సబ్ క్లాసిఫికేషన్ ఆఫ్ ఎస్సీస్) రాజీవ్ రంజన్ మిశ్రా(రిటైర్డ్ ఐఏఎస్ అధికారి) అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేశారు. సోమవారం నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న రెవెన్యూ భవనంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు సంబంధించి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి., శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్, ఉమ్మడి అనంతపురం జిల్లా అధికారులతో ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ, షెడ్యూల్ కులాల ఉపవర్గీకరణకు సంబంధించి ఆయా శాఖల వారీగా పూర్తి సమాచారాన్ని త్వరితగతిన కమిషన్ కు సమర్పించాలన్నారు. ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, పూర్తి సమాచారాన్ని సకాలంలో సమర్పించాలన్నారు. జిల్లాలో ఆయా శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలకు అమలు చేసిన, చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను ఉపకులాల వారిగా సమాచారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎస్సీ ఉపకులాలకు సంబంధించిన జనాభా, ఉద్యోగుల వివరాలు, విద్య వివరాలు, గ్రూప్ -1అండ్ 2, గ్రూప్ 3 అండ్ 4, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, పదవ తరగతి ఇంటర్మీడియట్ అండర్ గ్రాడ్యుయేషన్ (పాలిటెక్నిక్, ఐటిఐ ), గ్రాడ్యుయేషన్ (బిఏ, బీకాం, బి ఎస్ సి, మెడిసిన్ అండ్ పారా మెడిసిన్ అండ్ వెటర్నరీ సైన్స్, ఫైన్ ఆర్ట్స్), డిగ్రీ ఇంజనీరింగ్ ( ఇంజనీరింగ్, ఫార్మసీ, ఫార్మా -డి, ఐఐటి ) మరియు ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్, డ్వామా, ఏపీఎంఐపీ, మెప్మా, మహిళా- శిశు సంక్షేమ హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, ఫిషరీస్, స్కూల్ ఎడ్యుకేషన్, ఎస్సీ కార్పొరేషన్, వ్యవసాయ , పశుసంవర్ధక, సోషల్ వెల్ఫేర్, పరిశ్రమలు, డిఆర్డిఏ, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఎల్డిఎం, మున్సిపాలిటీ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలలోని 2014-15 నుండి 2024-25 వరకు షెడ్యూల్ కులాలకు సంబంధించి ఇప్పటి వరకు వారికి జనాభా నిష్పత్తిలో అందిస్తున్న వివరాలతో కూడిన పిపిటిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏకసభ్య కమిషన్ కు షెడ్యూల్ కులాల వారి నుండి 237 విజ్ఞాపనలు అందజేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా వినతులు, అభ్యంతరాలు స్వీకరించారు. అనంతపురం జిల్లాకు చెందిన షెడ్యూల్ కులాల ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగులు, న్యాయవాదులు నుంచి వినతులను స్వీకరించారు. వినతులు స్వీకరణతో పాటు వారి అభిప్రాయాలు సైతం ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ విన్నారు. వీటిని పూర్తిగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని కమిటీ స్పష్టం చేసింది.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, అడిషనల్ ఎస్పీ డివి.రమణమూర్తి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, డీఈవో ప్రసాద్ బాబు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెంటిలేటర్ నుంచి బయటపడ్డామని సీఎం అనడం హాస్యాస్పదం

## వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు బాకే హబీబుల్లా విమర్శ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



విభజన తరువాత రాష్ట్రానికి జరిగిన తీరని నష్టానికి భర్తీ చేసేందుకు గతంలో తన బాధ్యతగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పలుమార్లు కేంద్రానికి ప్రత్యేక హోదాపై డిమాండు చేయడం జరిగింది. 2020 లో కరోనా విపత్తు సమయములో ప్రజలకు మాజీ సీఎం జగన్ సహాయ సహకారాలు అందించారన్నారు. కేంద్రం సరిగా సహకరించపోయినా ఉన్న కొద్ది పాటి వనరులతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు ఇచ్చాన్నారు. ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్, BJP రెండు పార్టీలు పార్లమెంటు లో హామీ ఇచ్చారు, BJP ప్రభుత్వం రాష్ట్రప్రజలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, ప్రత్యేక హోదా హామిని పక్కన పెట్టేసారు. ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ కి పూర్తిస్థాయిలో మెజారిటీ లేకున్నా టీడీపీ మద్దతుతో ఉన్నా కేంద్రం నుండి ప్రత్యేక హోదా తీసుకొని వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నప్పటికీ నేను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక హోదా పై మాట్లాడక కేంద్రం నుండి వస్తున్న చిన్న చిన్న ప్యాకేజీలతో సంతృప్తి వ్యక్తం చేయడం శోచనీయం. ఇప్పుడున్న స్థితిలో కేంద్రం భవిష్యత్తులో ఉండక పోవచ్చు, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక హోదా కోసం ప్రయత్నాలు చేసి రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలని వైయస్సార్ సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు భాకే హబీబుల్లా డిమాండు చేస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన తుంగభద్ర ప్రాజెక్టు హైలవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 22,17,000/-(22 లక్షల 17000 రూపాయ ల ) చెక్కులను తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లింగాల మండల టీడీపీ సీనియర్ నాయకుడు దేవిరెడ్డి సంజీవ రెడ్డి ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకుఆర్థికంగా ఎంతగానో దోహదపడుతుందని కార్పొరేట్ స్థాయిలో నిరుపేదలకు వైద్యం అందుతుందని తెలిపారు. ఎన్ డి ఏ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు. పులివెందుల నియోజక వర్గానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసిల విషయంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమానికే పశు వైద్య శిబిరాలు : ఎం తిరుమలరెడ్డి.

ప్రజాభూమి,రామచంద్రపురం



పాడి రైతుల సంక్షేమానికే ప్రభుత్వం గ్రామాలలో పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రపురం మండలంలోని అనుపల్లి పంచాయతీ బొప్పరాజు పల్లి గ్రామంలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని పేర్కొన్నారు. గ్రామాలలో పశు సంరక్షణ కోసం పాడి రైతులకు గోకులం షెడ్లను ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని వివరించారు. మొదట విడతగా యర్రవారిపాళ్యం, చిన్నగొట్టుగలు మండలాలతోపాటు,నారావారిపల్లి మెగా పైలెట్ ప్రాజెక్టు నందు రైతులకు గోకులం షెడ్లను మంజూరు చేశారని , రెండవ విడత రామచంద్రపురం మండలంలో కూడా పాడి రైతులందరికీ మినీ గోకులం షెడ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ ఉచిత పశువైద్య శిబిరాలు జనవరి 30వ తేదీ వరకు మండలంలో అన్ని గ్రామాలలో నిర్వహించడం జరుగుతుంది, పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కుప్పం బాదూరు పశువైద్యాధికారి డాక్టర్ హేమ కుమార్ అన్నారు. పశు వైద్య శిబిరంలో 318 పాడిపశు వులకు పిడెదలు నివారణ కోసం స్ప్రే చేయడం, 62 పాడి ఆవులకు ప్రథమ చికిత్స నిర్వహించి, కట్టు సమస్య ఉన్న 23 పాడి ఆవులకు టీకాలు వేసామన్నారు.150 సన్న జవాలకు నటుల నివారణ కోసం మందులు తాపించామన్నారు. 100 గొర్రెలు, మేకలు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి షీపాంక్స్ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయ కిషోర్, కిరణ్ కుమార్, ఏపీవో హంస వేణి, టిడిపి నాయకులు చేకూరు జనార్ధన్ చౌదరి, పంతల వెంకటేష్ నాయుడు,సిద్దయ్య, ప్రకాష్, సోము, యోగ, నాగార్జున్, సర్పంచ్ గోవర్ధన్, విజయ్ కుమార్ రెడ్డి, జి మహేష్, కుమార్, బి కోటీశ్వర్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తూమురోతూ చక్రపాణికి అరుదైన ఆర్ట్ లెజెండ్ అవార్డు




ప్రజాభూమి ప్రతినిధి, ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ కి చెందిన ప్రముఖ చిత్ర కళాకారుడు తూమురౌతు చక్రపాణిని కోనసీమ చిత్రకళా పరిషత్ పోటీల్లో ఆర్ట్ లెజెండ్ అవార్డుకు ఎంపిక చేసి ఆదివారం అందచేశారు అమలాపురంలో జరిగిన 35 వ అంతర్జాతీయ కోనసీమ చిత్రకళా పరిషత్ బ్రహ్మోత్సవాల్లో ఈ అవార్డు చక్రపాణి స్వీకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల నిర్వాహకులు, కోనసీమ చిత్రకళాపరిషత్ వ్యవస్థాపకుల కొరసాల సీత రామస్వామి మాట్లాడుతూ చిత్రకారులను ప్రోత్సహించి వారిని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లడమే తమ సంస్థ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ శిల్పి రాజ్ కుమార్ వడియార్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. పణి కుమార్ చిత్రీకరించిన కృష్ణాష్టమి చిత్రమునకు గాను ఆర్ట్ లెజెండ్ అవార్డును వడియార్ చేతుల మీదుగా చక్రపాణి కి అందజేశారు. ఈ చిత్రలేఖనంలో చక్రపాణి కనపరచిన ప్రతిభను ప్రశంసించారు. చక్రపాణి చిత్రలేఖనంలో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకుని ప్రపంచ చిత్రకారుడిగా గుర్తింపు పొందాలని శిల్ప రాజ్ కుమార్ ఆకాంక్షించారు. ఏలేశ్వరం పట్టణనికి చెందిన పుర ప్రముఖులు ప్రజలు పలువురు చక్రపాణి కి అభినందనలు తెలిపారు

## ఇల్లు దగ్ధం బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన ముదునూరి.

ప్రజాభూమి, శంఖవరం :




ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎవరైనా కష్టాల్లో ఉంటే తన కష్టంగా భావించి, వారి కష్టాల్లో పాలుపంచుకుని తన వంతు ఆర్థిక సహాయం అందించడం పరిపాటిగా మారిన వ్యక్తి ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, ఎం ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు. శంఖవరం మండలం జి కొత్తపల్లి గ్రామానికి చెందిన అడ్డాల నూకరాజు, రాజబాబు కు చెందిన ఇల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమయ్యాయి. సోమవారం ముదునూరి మురళీకృష్ణంరాజు జి కొత్తపల్లి గ్రామంలో రెండు కుటుంబాలను పరామర్శించి, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూకరాజు కు 5000, రాజబాబు కు 2500 రూ ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ముదునూరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరైనా కష్టాల్లో ఉంటే రాజకీయాలకతీతంగా ఎం ఎం ఆర్ ట్రస్ట్ ద్వారా తన వంతు సాయం అందిస్తానని, తన అనుకున్న వారు ఆపదలో ఉన్నారని తెలిస్తే నిస్వార్ధంగా సాయం చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈగల విజయదుర్గ, చిన్నమ్ములు, గెడ్డం పెద్దిరాజు, నానిపల్లి చంటి, గదుల శ్రీను, కోన బాబ్జి, మామిడి శ్రీను, బర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో శరవేగంగా సిమెంట్ రోడ్లు నిర్మాణం పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్




ప్రజా భూమి జగ్గంపేట

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అటు అమరావతి నిర్మాణం ఇటు పోలవరం నిర్మాణం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం వంటి కార్యక్రమాలతో ఇది మంచి ప్రభుత్వాన్ని పేరు తెచ్చుకున్నారని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఆరు మాసాలు పూర్తికాకుండానే కోట్లాది రూపాయలతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు సిమెంట్ రోడ్లు డ్రైన్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని అన్నారు. జగ్గంపేట శ్రీరామ్ నగర్, టవర్ కాలనీ, తదితర కాలనీలలో రోడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, కుంచే రామకృష్ణ, వేములకొండ జోగారావు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెంలో కబాడీ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేసిన జ్యోతుల అనీష్ నెహ్రూ




ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం తిరుమలాయ పాలెం గ్రామంలో సర్పంచ్ పురం శెట్టి శివాజీ , ఎంపీటీసీ చేన్నంశెట్టి చక్ర రావు ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కబాడీ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ తనయుడు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మనవడు నవ యువ నేత జ్యోతుల అనీష్ నెహ్రూ అనంతరం విజేతలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివాజీ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా తిరుమలాయపాలెం గ్రామ దేవత కడేలమ్మ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు ఏర్పాటు చేశామని ఈ కబడి పోటీలను చిరంజీవి జ్యోతుల అనీష్ నెహ్రూ ప్రారంభించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారని తెలియజేశారు.

## తునిలో లలితా జ్యూయలర్రీ షోరూం

### యనమల చేతుల మీదుగా ప్రారంభోత్సవం

ప్రజా భూమి తుని




పారిశ్రామికంగా వాణిజ్యపరంగా తుని పురోభివృద్ధి సాధించాలని, తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆకాంక్ష వ్యక్తంచేశారు. పట్టణంలో లలితా జ్యూయలర్స్ 59 వ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఎండి కిరణ్ కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లలిత జ్యూయలర్స్ షోరూంను ప్రారంభించిన యనమల రామకృష్ణుడు లలితా యాజమాన్యాన్ని స్వాగతించారు అనంతరం మీడియాతో యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ పారిశ్రామిక, వాణిజ్య పరంగా అభివృద్ధి సాధిస్తే ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని, కార్పోరేట్ సంస్థలను ప్రోత్సహించి తుని పట్టణాన్ని వాణిజ్య కేంద్రంగా వెలుగొందేలా తన వంతు సహాయసహకారాలు అందిస్తామన్నారు. వ్యాపార సంస్థలు రావాలంటే వాణిజ్య వేత్తలకు అనువైన ప్రశాంత వాతావరణం ఉండాలన్నారు. అందుకు అనుగుణంగా తుని నియోజకవర్గాన్ని ప్రశాంతతకు కేరాఫ్ గా తీర్చిదిద్దామన్నారు. రౌడీయిజం,గుండా గిరి లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపార వర్గాలు తమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుకునే తుని లో అన్ని వాణిజ్య సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. మరో వైపు తీర ప్రాంతాన్ని పారిశ్రామికీకరణతో అభివృద్ధి తీర్చిదిద్దాలని అందుకు అనువైన పరిస్థితులు తీర ప్రాంతంలో పొందుపరిచామన్నారు. లలితా జ్యూయలర్స్ ఎండి కిరణ్ కుమార్ వ్యాపార విజ్ఞానుడని రెండు తెలుగు రాష్ట్రాల ల్లో 60 షోరూంలను నెలకొల్పి కొనుగోలు దారుల ముంగిటకు వజ్రవైఢూర్యాల తీసుకుని రావడంతో వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఎండీ కిరణ్ కుమార్ యనమలను సత్కరించారు ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్,కుసుమంచి సత్యనారాయణ యనమల లచ్చబాబు,మల్ల గణేష్ కుక్కడపు బాలాజీ, గాడి రాజబాబు, గొర్లి అచ్చియ్యనాయుడు అంకంరెడ్డి రమేష్, దంతులూరి చిరంజీవి రాజు,వెలగా వెంకట కృష్ణారావు,పప్పు నవీన్, రామలింగేశ్వర రావు, చిటికెల శ్రీనివాసరావు,మంతెన గంగాధర్, సుర్ల బోడయ్య అరిగెల నర్సింహమూర్తి,కొయ్యగా కేశవ్ తదితరులు పాల్గొన్నారు

## విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కంకణబద్ధుడైన చంద్రబాబు

### కేంద్రం నుంచి ఆర్థిక ప్యాకేజ్ సాధన: ప్రభుత్వ విఫ్ యనమల దివ్య

ప్రజా భూమి తుని



ఎందరో త్యాగధనుల వీరోచిత పోరాటం,త్యాగాల ఫలితంగా ఆవిష్కృతమైన విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర కే తలమానుకంగా ఆంధ్రప్రదేశ్ మణిహారంగా నిలిచిన విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కృషి ఫలించిందని ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆనాడు వైకాపా నేత జగన్మోహన్ రెడ్డి తనపై ఉన్న కేసుల నుంచి విముక్తి కోసం కేంద్రం ముందు తలవార్చారని అవసరమైతే రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు వెనకాడలేదని ఆమె ఓ ప్రకటనలో ఎద్దేవా చేసారు. ముఖ్యమంత్రి హోదాలో ఆనాడు జగన్ రెడ్డి డిల్లీ ముందు చక్కర్లు కొట్టారని ఇది జగమెరిగిన సత్యమన్నారు. ఇదంతా తెలుసుకున్న ప్రజలు నవ్యాంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణం చంద్రబాబు తోనే సాధ్యమని గుర్తెరిగి ఎన్డీయే కూటమి అధ్భుత విజయాన్ని అందించారని పేర్కొన్న యనమల దివ్య చంద్రబాబు అధికారం చేపట్టినప్పట్నుంచీ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. సీఎం హస్తినకు వెళ్ళిన ప్రతిసారిగుడ్ న్యూస్ తో వస్తున్నారని తాజాగా ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కేంద్రాన్ని ఒప్పించి11440కోట్ల ఆర్థిక ప్యాకేజ్ కి కేంద్ర కేబినెట్ కమిటి ఆమోదం తీసుకుని వచ్చారని యనమల దివ్య పేర్కొన్నారు. జగన్ రెడ్డి విధ్వంసకర పాలనలో ప్లాంట్ ఆస్తులను అమ్ముకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తారన్నారు అయితే విశాఖ స్టీల్ పరిరక్షణ బాధ్యతను భుజాన వేసుకున్న చంద్రబాబు ఆదిశగా ముందడుగు వేసారన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు సామర్థ్యం ఉన్న స్టీల్ ప్లాంట్ గత పాలకుల నిర్లక్ష్యం వల్లపీకల లోతు అప్పుల్లో కూరుకుని పోయిందని, ఎన్డీయే అధికారంలోకి వచ్చిన వెంటనే ఉత్తరాంధ్ర అభివృద్ధి తో పాటు విశాఖ స్టీల్ పరిశ్రమపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని దివ్య పేర్కొన్నారు

## పేదవాడి ఆకలి తీర్చడమే అన్నా క్యాంటీన్ల లక్ష్యం

### కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట




స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీటీడీ బోర్డు నెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈవారం ఆర్థిక సహాయం అందించిన కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామానికి చెందిన ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ కు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తెలుగువాడు ఆరాధించే నాయకుడు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు పేదవాడు కడుపునిండా అన్నం తినాలి ఆశయం ఆయన ఆశయాన్ని నిజం చేస్తూ ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా భోజనం అందించిన వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాలుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని దీనికి దాతల సహకారం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వ వీరబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి యస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, తోట గాంధీ, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, బూపాలపట్నం, ప్రసాద్ దాపర్తి సీతారామయ్య, బు వేములకొండ జోగారావు, యల్లవెల్లి సీఎం, దేగల సత్తిబాబు, నాగిరెడ్డి అనిల్, బొజ్జపు శ్రీను, పుర్రె వీరబాబు, తుమ్మల కిషోర్, ఎండి కాజా తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి 31వ వరకు ఉచిత పశు ఆరోగ్య శాఖ శిబిరాలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లోపిఠాపురం మండలం చిత్రాడ మరియు నరసింగపురం గ్రామంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు పశు ఆరోగ్య శిబిరాలు క్యాంపెను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పశు ఆరోగ్య డాక్టర్ పి.బి.రంజిత్ సింగ్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు పది రోజులు జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని వివిధ గ్రామాల్లో ఈ పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామని ఆయా గ్రామాల్లో ఉన్న ప్రతి జంతువుకి క్షుణ్ణంగా పరీక్షించి వాటి యొక్క ఆరోగ్య పరిస్థితిని బట్టి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని,అలాగే నర్సింగపురంలో డా తిరుమల రావు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.డి డా టీ.ఎస్.రమేష్ చంద్ర,సర్పంచ్,ఎంపీటీసీ మరియు మండలానికి సంబంధించిన వెటర్నరీ డాక్టర్స్ గ్రామ ప్రజలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లపై జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు తెలియజేస్తున్న టౌన్ ఎస్ఐ మణికుమార్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోఈరోజు పిఠాపురం లోని ఉప్పాడ రోడ్ సెంటర్లో ఉన్నటువంటి మున్సిపల్ పార్కులో పిఠాపురం టౌన్ ఎస్సై మణికుమార్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు మీకు ఎప్పుడైనా ఫోన్ చేసి మీకు గిఫ్ట్ తగిలింది. మీ అకౌంట్లో డబ్బులు పడ్డాయి చెక్ చేసుకోండి అని చెప్తుంటారు అలాంటి కాల్స్ వచ్చినప్పుడు కానీ లేదా సైబర్ నేరగాళ్ల నుంచి బెదిరింపులు వచ్చిన మీరు ఎవరికీ భయపడవస లేదు పోలీస్ స్టేషన్కు వచ్చి ఏదైతే నెంబర్ వచ్చిందో ఆ ఆ ఫోన్ నెంబర్ పై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇస్తే పోలీసులు మీకు రక్షణగా ఉంటారని ఎస్సై అన్నారు అడిషనల్ ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్నటువంటి సైబర్ నేరాలు గురించి మరియు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు తెలియజేస్తూ అవగాహన సదస్సుని ఏర్పాటు చేయడమైనది.



## బైక్ నడిపిన మైనర్ యువకులకు తల్లిదండ్రులు పిలిపించి కౌన్సిలింగ్

### మద్యం సేవించి బైక్ నడిపితే జైలుకే ఎస్ఐ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో టౌను పోలీస్ స్టేషన్ రూరల్ పోలీస్ స్టేషన్ టౌన్ ఎస్ఐ మణికుమార్ రూరల్ ఎస్సై గుణశేఖర్ ఆధ్వర్యంలో ఈరోజు వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ మందు తాగి బళ్ళు నడుపుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవు తాగిన వ్యక్తులను యొక్క వాహనదారుల డాక్యుమెంట్స్ తనిఖీ చేసి నెంబర్ ప్లేట్లు లేని, పత్రాలు లేని వాహనాలను మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం అయినది. అదేవిధంగా ట్రాఫిక్ ఇర్ రెగ్యులర్టీస్ ఉన్న వాహనదారులపై చలానా విధించడమైనది. ముఖ్యంగా వాహనదారులు అందరికీ హెల్మెట్ యొక్క ఉపయోగాలు గురించి అవగాహన కల్పించడం అయినది.

## మంత్రి సుభాష్ కు అభినందన సత్కారం....!



ప్రజాభూమి,రామచంద్రపురం.

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాస్ కు రామచంద్రపురం నియోజకవర్గానికి చెందిన పలువురు కూటమి నేతలు అభినందనలతో కూడిన ఘన సత్కారం చేసారు.సుభాష్ కృష్ణాజిల్లా ఇన్చార్జ్ మంత్రిగా జిల్లా ఎమ్మెల్యేలను ఎంపీలను అధికారులను సమన్వయంతో కృష్ణాజిల్లా ప్రగతి పథంలో నడిపిస్తున్న తరుణంలో వాసంశెట్టి సుభాష్ ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించిన సుభాష్ సందర్భంగా ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో కృష్ణాజిల్లాను నిలిపినందుకు మంచి నాయకత్వంతో ముందుకు సాగుతున్న రామచంద్రపురం శాసనసభ్యులు రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వానవిశెట్టి సుభాష్ ని సోమవారం పలువురు కూటమి నేతలు అభినందించి ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళిత నాయకులు రవ్వా భూషణం ,ద్రాక్షారామ పంచాయతీ సర్పంచ్ అరుణ,పిల్లి నాగు మేడిశెట్టి వాడపల్లి తోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగారంగా వైభవంగా శ్రీ భీమేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహిద్దాం...!

### కార్మిక శాఖ మంత్రి సుభాష్- 4 సభ్యులతో వైదిక కమిటీ ఏర్పాటు.

ప్రజాభూమి,రామచంద్రపురం.

శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ద్రాక్షారామంలో వచ్చేనెల ఫిబ్రవరి 8 నుంచి 14 వరకు జరుగు శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాలపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ , దేవస్థాన కార్యనిర్వాహణాధికారిణి, సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు, అభిషేక పురోహితులు, చండీ పారాయణదారులు, ఆలయ సిబ్బంది, భక్తులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నలుగురు దేవస్థాన సభ్యులకు వైదిక కమిటీ ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ కమిటీ దేవస్థానంలో జరిగే ప్రతి వైదిక కార్యక్రమంలో ముహూర్తములు, విధి విధానాలను నిర్ణయిస్తారని కార్యనిర్వాహణాధికారిణి తెలియజేస్తున్నారు. ఎన్నడూ జరగ నటువంటి విధముగా అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాలు జరపాలని మంత్రి సుభాష్ ఆదేశించారు. అనంతరం రథంను బయటకు తీసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం గారు, ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామచంద్రపురం డిఎస్పీ గా రఘువీర్ బాధ్యతలు.

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం డిఎస్పీ గా బి.రఘువీర్ బాధ్యతలు చేపట్టారు.ఈమేరకు ఆయన సోమవారం రామచంద్రపురం డివిజన్ పోలీస్ కార్యాలయంలో డిఎస్పీ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో పలువురు డిఎస్పీలు బదిలీల్లో బాగంగా రఘువీర్ రామచంద్రపురం డిఎస్పీ గా ఇక్కడకు వచ్చారు.ఈసందర్భంగా ఆయనకు డివిజన్ పరిధిలో గల సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛంఅందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## కుష్టి వ్యాధి అనుమానితులు నిర్మూలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### - జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాలను కోనసీమ జిల్లాలో కుష్టువ్యాధి అను మానితులు సద్వినియోగం పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు.ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన చాంబర్ నందు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమ గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్య క్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాలో ఈ నెల 20 వ తేదీ నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.చర్మంపై స్పర్శలేని మచ్చలు, మం దమైన మెరిసే జిడ్డు గల చర్మం (చర్మం ఉబ్బెత్తు గా) బత్తాయి తొక్క లాగ ఉండటం,చెవులపై, వీపు పై, ఎదపై నొప్పిలేని బొడిపెలు, కను బొమ్మలు మరియు కను రెప్పల వెంట్రుకలు రాలిపోవ డం, కను రెప్పలు మూతపడక పోవడం,ముక్కుదిబ్బడ, ముక్కులో నుండి రక్తం కారడం,కాళ్ళు, చేతులు తిమ్మిళ్లు లేక జోములు కలిగి ఉండుట, అరిచేతులు, అరికాళ్ళలో స్పర్శ కోల్పో వడ%శీ%,చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించక పోవడం,చేతుల నుండి వస్తువులు జారిపోవడం, కాళ్లకు చెప్పులు జారి పోవడం, తెలియకుండానే చేతు లు, కాళ్లలో బొబ్బలు రావడం,చేతి వేళ్లు, కాలివేళ్లు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం,పై అనుమానిత లక్షణాలు ఉన్న ఎడల మీ ఇంటి వద్దకు ఆరోగ్య కార్యక ర్తలు పరీక్ష చేయడానికి వచ్చినప్పుడు చూపించు కోవాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,ఆరోగ్య కార్య కర్త వద్ద మందులు ఉచితంగా సరఫరా చేస్తూ అంగ వైకల్య నివారణకు సహకరిస్తారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కుష్టు వ్యాధి మరియు అదనపు డిఎం అండ్ హెచ్ ఓ సిహెచ్ వి భరత్ లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## థియేటర్లలో మౌళిక వసతులపై ఆర్డీవోకు ఫిర్యాదు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



సంక్రాంతి పండగ సందర్భంగా విడుదలైన భారీ చిత్రాలకు టికెట్ రేట్లు పెంచుకుని, సామాన్యుల జేబుకు చిల్లులు పెడుతున్నారని తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకటరాము ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రజాఫిర్యాదుల కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. థియేటర్లలో కనీస సౌకర్యాలు కల్పించకుండా మెయింటినెన్సు చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. టాయిలెట్లలో అపరిశుభ్ర వాతావరణం నెలకొందన్నారు. థియేటర్లలో తినుబండారాల ధరలు ప్రదర్శించకుండా ఎక్కువ రేట్లు వసూలు చేసి ప్రేక్షకుల జేబుకు చిల్లులు పెడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మూలిగే నక్కపై తాటిపండు చందంగా పరిస్థితి నెలకొందన్నారు. తినుబండారాల ధరలు ప్రదర్శించి దోపిడికి అడ్డుకట్ట వేయాలని పితాని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి...!

### పచ్చదనం, పరిశుభ్రంతో మంచి ఆరోగ్యం.

### పలు డ్రైన్లు, రోడ్లు పరిశీలించిన కూటమి నాయకులు, అధికారులు

ప్రజాభూమి రామచంద్రపురం.





ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం సూచించారు. ఈ మేరకు ఆయన రామచంద్రపురం పట్టణంలోని పలు వార్డులను మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి పలు వార్డులు, హిందూ స్మశాన వాటికలు పరిశీలించి తగు సూచనలు చేశారు. తొలుత లలిత నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, గుబ్బలవారి పేట, అంకం వారి వీధి, సూర్య నగర్ తదితర వార్డుల్లో శానిటేషన్, డ్రైన్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో పరిశుభ్రంగా, పచ్చదనం కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు, ఆయా వీధుల్లో డ్రైన్లు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే కైలాస భూమి ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుగా ఉంచాలని మున్సిపల్ అధికారులను కోరారు. పరిసరాల పరిశుభ్రతతో మంచి ఆరోగ్యం పొందచ్చని సూచించారు. ఇది ఇలాఉండగా కూటమి నేతలుతో సత్యం కలిసి ప్రజాసమస్యలుపై స్పందించి ఈ వయస్సులో తిరగాడాన్ని ఆయా చోట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మున్సిపల్ డిఇ, ఏఇ, వర్క్ ఇన్స్పెక్టర్, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పది ఓపెన్ రీఛార్జ్ లో 77 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటు లోకి వస్తుంది.

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లాలో 9 ఒపెన్ రిచెస్ వద్ద 5,51, 000 మెట్రిక్ టన్నులు ఇసుక ,10 డిసిల్టేషన్ పాయింట్లు వద్ద 5,37,018 మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటు లో ఉందని, త్వరలో మరో 10 ఒపెన్ రిచెస్, ఆరు సెమీ మెకన్సైజ్డ్ రిచెస్ 77 లక్షల మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో తీసుకొని రావడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, మార్గదర్శకాల ప్రకారం బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకు మార్గదర్శకాల మేరకు ఇసుక రిచ్ లలో త్రవ్వకాలు లోడింగ్ కు అనుమతించడం జరిగిందన్నారు. సెమీ మెకానైజ్డ్ ఒపెన్ సాండ్ రిచెస్ పబ్లిక్ హియరింగ్ కి చెంది నిడదవోలు మండలం పురుషోత్తం పల్లి రీచ్ కి ఫిబ్రవరి 10, కొవ్వూరు ఆరికిరేవుల రీచ్ 11 న , తాళ్లపూడి మండలం తాడిపూడి , ప్రక్కిలంక రిచ్ 12 న , నిడదవోలు మండలం పెండ్యాల , కొవ్వూరు మండలం చీడీపీ , సీతానగరం మండలం సింగవరం ఇసుక రిచ్ లకి ఫిబ్రవరి 13 న పబ్లిక్ హియరింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్డీవోలు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలను అనుసరించి వ్యవహరించాలని కలెక్టరు సూచించాంపడవల ద్వారా నడపడానికి ఫోర్ షోర్ ప్రాంతం దాటి డి సిల్టేషన్ కోసం అవకాశం ఉన్న రీచ్ లను చైనేజ్ ను అనుసరించి ర్యాంపు పాయింట్స్ గోదావరీ హెడ్ వర్క్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుర్తించిన వాటిపై తగిన అనుమతులు కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొత్తగా గుర్తించిన కడియం మండలం వేమగిరి ఏ, పెరవలి మండలం తీపర్రు ఏ, బి లు, నిడదవోలు మండలం జీడిగుంట ఏ , బి లు, పందలపర్రు కొత్తగా గుర్తించిన సెమీ మెకనైజ్డ్ రీచేస్ మైనింగ్ ప్లాన్ అనుమతికి ప్రతిపాదనలను సిద్ధం చేసుకుని, ఇరిగేషన్ అధికారులు ద్వారా అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు.కొత్తగా గుర్తించిన కడియం మండలం వేమగిరి ఏ, పెరవలి మండలం తీపర్రు ఏ, బి లు, నిడదవోలు మండలం జీడిగుంట ఏ , బి లు, పందలపర్రు కొత్తగా గుర్తించిన సెమీ మెకనైజ్డ్ రీచేస్ మైనింగ్ ప్లాన్ అనుమతికి ప్రతిపాదనలను సిద్ధం చేసుకుని, ఇరిగేషన్ అధికారులు ద్వారా అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు.ఏజెన్సీస్ నుంచు పరిపాలన పరమైన ఖర్చులను వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. జిల్లాలో ఇసుక రవాణా చేస్తూ నియమ నిబంధనలను ఉల్లంఘించిన 77 వాహనాలను సీజ్ చేసి, నాలుగు కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. 480 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చెయ్యడం, రూ 24,71,000 అపరాధ రుసుం విధించడం, యంత్ర పరికరాల వాడకం, అధిక మొత్తంలో వసూలు నేపథ్యంలో మూడు రీచ్ ల కు చెందిన కాంట్రాక్టు ఉత్తర్వులు రద్దు చెయ్యడం జరిగిందని అధికారులు వివరించారు. అర్హత కలిగిన బోట్స్ మ్యాన్ సొసైటి లనుంచి వొచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అర్హత కలిగిన వారికి అనుమతులు మంజూరు చెయ్యాలని కమిటి సమావేశం లో నిర్ణయించడం జరిగింది. పట్టా ల్యాండ్ వద్ద పరిమితులకు లోబడి అనుమతులు మంజూరు చెయ్యాలని సూచించారు. అందుకు అనుగుణంగా సామర్ధ్యం అనుసరించి సి టి ఇ, సి టి వో లని జారీ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఈ ఈ (ఇరిగేషన్ రివర్ కన్సర్వేటరీ) ఆర్. కాశీ విశ్వేశ్వర రావు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారి బి వి గిరి, ఇన్చార్జి డిపివో ఎమ్. నాగలత, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు , ఇరిగేషన్ డి ఈ బాబు పోల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిలు తదితరులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ - మీ కోసం లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి.

### - ఆర్డీవో కృష్ణ నాయక్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి అర్జీదారునికి పూర్తి స్థాయి న్యాయం చెయ్యాలని ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ – మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 5 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు.రాజమహేంద్రవరం, రామదాసు పేటకు చెందిన టి. సుధీర్ అనే వ్యక్తి తనకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయవలసినదిగా కోరుతూ దరఖాస్తు నందు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం, కాతేరు గ్రామానికి చెందిన జి. శ్రీదేవి అనే మహిళ తన భూమిని పక్క పొలం వారు ఆక్రమించినందున ఇది సర్వే చేసి సరి చేయవలసినదిగా దరఖాస్తు నందు కోరి ఉన్నారు. గోకవరం మండలం, కృష్ణుని పాలెం గ్రామానికి చెందిన ఎం. తరంగిణి తన భూమిని ప్రక్క పొలం వారు ఆక్రమించుకున్నందున తనకు రీ సర్వే చేసి సమస్యలు పరిష్కరించవలసిందిగా దరఖాస్తు నుండి పేర్కొన్నారు. కోరుకొండ గ్రామానికి చెందిన బి. వెంకట్రావు అనే వ్యక్తి తన భూ సరిహద్దు దాటి తన భూమి ఆక్రమించినందున తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకొని ఉన్నారు. సీతానగరం గ్రామానికి చెందిన ఎం. నరసింహమూర్తి అనే వ్యక్తి చాలా సంవత్సరాలుగా తనకు పింఛను రావడంలేదని, తనకు పింఛను మంజూరు చేయవలసినదిగా కోరుతూ దరఖాస్తు చేసుకొని ఉన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరం పీజీఆర్ఎస్ లో 54 అర్జీలు స్వీకరణ

**క్షేత్ర స్థాయి అధికారులు ప్రజలతో సమస్యలపై సానుకూలంగా స్పందించాలి**
**క్షేత్ర స్థాయి సిబ్బంది పై ఆధారపడి విధుల నిర్వర్తించడం ఏమిటి..?**
**ప్రతి సోమవారం కలెక్టరేట్ కు వస్తున్న అర్జీలు ఇందుకు నిదర్శనం**
**- కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.సోమవారం రాజానగరం మండలం లో స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పి జి ఆర్ ఎస్ కి జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, మండల స్థాయి పి జి ఆర్ ఎస్ లో ప్రజల నుంచి రెవిన్యూ 30, పంచాయతి రాజ్ 11 , పోలీస్ 2, ఇతర శాఖలు 11 అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు.

క్షేత్ర స్థాయి అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి, వి ఆర్ వో, సచివాలయం సిబ్బంది పై ఆధారపడి పనిచెయ్యడం జరుగుతోందని పేర్కొన్నారు. సచివాలయ సిబ్బంది అధికారులకి అదనపు మానవ వనరులు కింద వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాధ్యత వహించాల్సి అధికారులు కింద స్థాయి సిబ్బంది పై ఆధారపడడం ద్వారా మీ గుర్తింపు కోల్పోతారన్నారు. అధికారులు ఎవరి బాధ్యతలు వారూ గుర్తెరిగి పనిచేయాలని , లేని ఎడల ఈ పరిపాలనా యంత్రాంగం ఎందుకు అని ప్రశ్నించారు. మండల స్థాయి పరిష్కారం అయ్యే అర్జీలు పరిష్కారం కోసం కలక్టరేట్ కు ం ా వ డ ం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మీ వద్ద సమస్య పరిష్కారం కోసం రావడం జరిగినా, వాటికీ పరిష్కార మార్గం చూపలేకపోవడం వల్ల తన వద్దకు వస్తున్నట్లు తెలిపారు. ఇది మీ పనికి నిదర్శనం అన్నారు. ప్రజలు మీ నుంచి ప్రతిస్పందన కోరుకుంటున్నారని, బాధ్యత వహించాల్సి మీరు ఆమేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని మీ ద్వారా, కొన్ని ఇతర అధికారులతో సమన్వయం చేసుకోవడం ద్వారా, మరికొన్ని ఉన్నత అధికారుల ద్వారా పరిష్కారం లభించే అవకాశం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, తాహసిల్దార్ జీవిఎల్ దేవి, డీఎల్ డివో పి.. వీణా దేవి, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలి

### తెల్లవారు జామునే పారిశుధ్య పనులు తనిఖీ చేసిన కమిషనర్ భావన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



పారిశుధ్య నిర్వహణ విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, సకాలంలో చెత్త సేకరణ పూర్తి చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ సూచించారు. పారిశుధ్య తనిఖీల్లో భాగంగా సోమవారం తెల్లవారు జామునే.. తీవ్రమైన మంచులో కమిషనర్ భావన పర్యటించారు. నగరంలోని రామారావు పేట మూడు లైట్ల జంక్షన్, భానుగుడి జంక్షన్ చార్మినార్ టీ సెంటర్ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. ఇంటింటా చెత్త సేకరణ జరుగుతున్న తీరును గమనించారు. చెత్త సేకరణ ఎలా జరుగుతున్నదీ అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా తీసుకుంటున్నారా? అని ఆరా తీశారు. అపార్టుమెంట్ల నుంచి చెత్త సేకరణ గురించి ప్రశ్నించారు. చెత్త సేకరణ వాహనాల రాకపోకల సమయాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నగర ప్రజలు కూడా కాకినాడ నగరాన్ని క్లీన్డ్ సిటీగా ఉంచేందుకు సహకరించాలని, పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్, ఇన్‌స్పెక్టర్లు కమిషనర్ వెంట ఉన్నారు.

# పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సమచిత స్థానం దక్కుతుందని ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా సేవాదళం అధ్యక్షులుగా నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని నియమితులైన సందర్భంగా సోమవారం పోరుమామిళ్ల పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలవాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని, పార్టీ అభివృద్ధికి పాటుపడతానని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలచెరువు సర్పంచ్ వేణుగోపాల్ యాదవ్, చింతలచెరువు ఉప సర్పంచ్ రవికుమార్ రెడ్డి సుబ్బారెడ్డి, సునీల్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పోలీసులు

## శభాష్ పోలీస్ అంటూ ప్రజలు ప్రశంసలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:





కడప జిల్లా కలసపాడు మండలం గిద్దలూరు రోడ్డు నందు తెలుగంగ కాలువ వద్ద ఆదివారం రాత్రి కంపచెట్లలో ఇరుక్కున్న సాధువు పశుపతి నెల్లూరు జిల్లా వయసు 67 డే బెస్ట్ కు పోతున్న కలసపాడు పోలీసులు మోమిన్ హుస్సేన్, జగదీష్ బాబుకు పొలం దగ్గరికి వెళ్లి వస్తున్న ఒక వ్యక్తి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన పోలీసులు కంపచెట్ల నుంచి బయటికి లాగి 108 కు అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడినారు. సాటి ఉద్యోగస్తులు పై అధికారులు వీరిద్దరిని అభినందనలు తెలిపారు. ప్రజలందరూ శభాష్ పోలీస్ అంటూ అభినందనలు తెలిపారు.

# అసంపూర్తిగా ఉన్న బిల్డింగులు పూర్తి చేయాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల:





పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పంచాయతీ లోని సుంద రయ్య కాలనీ. రజాసాహెపేట లోని తిరువెంగళపురం బిల్డింగులు స్లాబ్ వరకు వచ్చి ఆగిపోవడం జరిగినది ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన సంబంధిత అధికారులు కనీసం వాటి వైపు చూసిన దాఖలు లేవు ఇప్పటికైనా జిల్లా అధికారులు పరిశీలించి అంగన్వాడి స్కూల్ పైన నిత్యం తనిఖీ చేసి పిల్లలకు సరైన సౌకర్యాలు కల్పించి ఎక్కడైతే బిల్డింగులు కూడా లేని గ్రామాలకు వెంటనే అంగన్వాడీ బిల్డింగ్ మంజూరు చేయించాలని కోరడమైనది. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిన ఇప్పటికీ సక్రమంగా అంగన్వాడి సెంటర్లు ఏ ఒక్కచోట సరైన వసతులు కల్పించడంలేదు. అంగన్వాడి స్కూల్ లో పైన పర్యవేక్షణ సరిగా లేకపోవడం వలన సెంటర్లను పట్టించుకోవడం లేదు. జిల్లా పీడీ అంగనవాడి స్కూల్ పైన తనిఖీలు చేయకపోవడం వలన వారి ఇష్టారాజ్యంగా స్కూల్లు అన్నిఅస్తవ్యస్తంగా ఉంటున్నాయి.

# బద్వేల్లో జరుగు సిపిఐ జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



ఈనెల 27, 28, 29 తేదీల్లో బద్వేల్ లో సిపిఐ జిల్లా రాజకీయ సైందాధిక శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని , సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కేశవ, పార్టీ సభ్యులకు , ప్రజాసంఘాల బాధ్యులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు ప్రజలకు కూడు గూడు కోసం, బ్రిటిష్ వారి తో పోరాటం చేసి ప్రాణాలర్పించిన పార్టీ సిపిఐ అని అన్నారు. రైతాంగం కోసం ప్రాజెక్టుల కోసం, ప్రాణాలు బలిపెట్టిన పార్టీ , మన జిల్లాలో ఏ ప్రాజెక్టు కట్టాలన్న ముందుంది పోరాడిన పార్టీ, కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని లక్ష మందికి ఉద్యోగాలు కల్పించాలని, పొద్దుటూరులో పాల కేంద్రం, పేపర్ మిల్లులు, చెన్నూరులో చక్కెర ఫ్యాక్టరీ, కడప బెంగళూరు రైలు మార్గం, గిద్దలూరు నుండి పోరుమామిళ్ల మీదుగా భాకరాపేట వరకు రైలు మార్గం ఏర్పాటు చేయాలని, జిల్లాలోని ప్రభుత్వ వంక వాగు చెరువు రస్తా అసైనైడ్ అసైన్డ్ దేవాదాయ భూదాన ఇనాం భూములు అన్యాకాంతం కాకుండా కాపాడడం కోసం ముందుండి పోరాటం చేస్తామని, ప్రతి పేదవాడికి ఇంటి పట్టా బంజర భూమి దక్కేవరకు తదితర అంశాల పైన ఈ జిల్లా శిక్షణ తరగతుల్లో చర్చించుకుని భవిష్యత్తు ఉద్యమముగా పోరాటం చేసి ప్రజలకు నమ్మకాన్ని కల్పిస్తామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితిగా విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెన్నయ్య, సఫా, పిరయ్య, నరసింహులు, వెంకటసుబ్బయ్య, చంద్ర, నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డులో పరిశుభ్ర వాతావరణం ఏర్పాటుకు కృషి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



ప్రతి వార్డులో పరిశుభ్ర వాతావరణం ఏర్పాటుకు కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. సోమవారం కమిషనర్ మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా స్థానిక జార్జి క్లబ్ వద్ద వున్న కాలువలో పేరుకుపోయిన చెత్తను పరిశుద్ధ కార్మికులచే తొలగించారు. అలాగే ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ పూర్తిస్థాయిలో అమలు అయ్యే విధంగా చూడాలని సంబంధించిన వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీస్ ను ఆదేశాలు జారీ చేశారు. గోపి రైస్ మిల్ రోడ్డు మరియు శ్రీరామ్ నగర్ ప్రాంతాలలో అక్కడి ప్రజలతో ఇంటింటి చెత్త సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ఎం గోవింద రెడ్డి, యస్.నూర్ బాషా పాల్గొన్నారు.

# నేటి నుండి వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

మండలంలోని పెద్ద శెట్టిపల్లె గ్రామంలో వున్న వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు గోపవరం గ్రామంలోని ఎంపియుపి ప్రభుత్వ పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడునని కళాశాల కరస్పాండెంట్ జి. హుస్సేన్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. సిద్ధేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు జి. రామాంజనేయ రెడ్డి, యమ్. శ్రీనివాసులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ తేజ 21న తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, 22వ తేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4-30 గంటల వరకు సాధారణ వైద్య పరీక్షలు డాక్టర్ జి. రాజా రామ్ మోహన్ రెడ్డి, 23వ తేదీ మధ్యాహ్నం గురువారం మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 4:30 వరకు దంత వైద్య పరీక్షలు డాక్టర్ బి. శ్రీ లక్ష్మీ ఉచిత పరీక్షలు నిర్వహించి, మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తారని వివరించారు. కావునఈ సదవకాశాన్ని గ్రామప్రజలు సద్వినియోగ పరచుకోవాలని సూచించారు.

# నారా లోకేష్ ను ఉప ముఖ్యమంత్రిగా నియమించాలి

**రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి మేడ విజయ శేఖర్ రెడ్డి**

**ఒంటిమిట్టలో ఘనంగా మేడా విజయశేఖర్ రెడ్డి జన్మదినం వేడుకలు**

ప్రజా భూమి ఒంటిమిట్ట:



నారా లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. ఒంటిమిట్టలో మేడా విజయ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తన సంతోషాన్ని అభిమానులతో పంచుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ అరాచక పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రలో ప్రజల యొక్క సమస్యలు తెలుసుకున్న వ్యక్తిగా ఆ సమస్యలను పరిష్కరించాలంటే నారా లోకేష్ కు డిప్యూటీ సీఎం పదవి ఇస్తే ప్రజలకు భరోసాగాను, కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆశాభావ వ్యక్తం చేశారు. లోకేష్ కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తే రాబోయే కాలంలో ముఖ్యమంత్రిగా చేసేందుకు సహాయ పడుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి, కార్య కర్తలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. పార్టీ పటిష్టతకు కృషి చేస్తామన్నారు.కార్యకర్తలే తెలుగుదేశం బలం అని అన్నారు. విజయ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయనకు దీర్ఘాయుషు, ఆరోగ్యం కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఒంటిమిట్ట చెరువు సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు చింత గింజల సుబ్రహ్మణ్యం, పాలకూరి దత్తాత్రేయ, తులసిదిలీప్, సుంకేసుల చౌడయ్య, దున్నుతల రఘురాం రెడ్డి, మదన్ రెడ్డి, భాను ప్రకాష్ రాజు,కత్తి అయ్యవారయ్య, ప్రతి కృష్ణయ్య, రంతు తదితరులు ఉన్నారు.



# కాశినాయన మండల కన్వీనర్ గా హనుమంతురెడ్డి నియామకం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



కాశినాయన మండలం కన్వీనర్ గా హనుమంతురెడ్డి నియామకం పట్ల అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి సోమవారం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డిని పూలమాలతో సాలవతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లదే కీలక పాత్రజగనన్నతోనే రాష్ట్రానికి మేలుగత ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలు మరిచిపోలేదు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాశినాయన మండల కన్వీనర్ హనుమంతురెడ్డి అభినందనలు తెలియజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ కాశి నాయన మండల కన్వీనర్ గా హనుమంతు రెడ్డి నియమితులైన సందర్భంగా పోరుమామిళ్ల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించారు ఆయనతోపాటు దాదాపు 100 మందికి పైగా పార్టీ శ్రేణులు తరలివచ్చారు. వీరిని ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి మాట తప్పారని దుయ్యబట్టారు. ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలయ్యే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈ విషయంలో మండల కన్వీనర్లదే కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పదవులు బాధ్యతను పెంచుతాయనే విషయాన్ని గుర్తుచేశారు. నూతన మండల కన్వీనర్ హనుమంతురెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తామని చెప్పారు. ప్రజలకు అండగా ఉంటామన్నారు. తనను నమ్మి తనకు పదవి వచ్చేలా చేసిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ గురువిరెడ్డి, జిల్లా సెక్రెటరీ యాక్టివేట్ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి,నాగ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, దేవసాని సత్యం రెడ్డి, కొండారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ నెంబర్ వెంకట్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు, సర్పంచ్ పిచ్చిరెడ్డి, గణేష్, జిల్లా ప్రచారం విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి,వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యోగివేమన జయంతిని ప్రభుత్వం మర్చిపోవడం చాలా బాధాకరం

ప్రజాభూమి పులివెందుల టౌన్



ప్రజాకవి యోగి వేమన తన నీతి పద్యాలతో అందరినీ ఆకట్టుకున్నారని, అలాంటి ప్రజా కవి యోగి వేమన జయంతిని ప్రభుత్వం మర్చిపోవడం చాలా బాధాకరమని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు యర్రపు రెడ్డి సురేంద్రారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సర్వోత్తమ రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పులివెందుల పట్టణంలో పాత ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023లో గత ప్రభుత్వం 164 జీవో ద్వారా యోగి వేమన జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని, ప్రస్తుత ప్రభుత్వం యోగి వేమన జయంతిని మరిచిపోవడం విచారకరమన్నారు. యోగి వేమన నీతి పద్యాలతో ప్రజల జీవనశైలి, మంచి నడవడిక, ప్రజలలో మార్పు గురించి తెలియజేశారని వారన్నారు. అలాంటి ప్రజాకవి యోగివేమనను ప్రభుత్వం మరిచిపోవడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యోగి వేమన జయంతిని అధికారికంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. వేమన మహాకవి ఒక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని జయంతి ఉత్సవాలు చేయకపోవడం పద్ధతి కాదన్నారు. వాన చినుకు.. వేమన పద్యాలు తెలియని తెలుగువారు ఉండరన్నారు. అలాంటి విశ్వ కవి జయంతిని ప్రభుత్వం మరిచిపోవడం చాలా బాధాకరమైన విషయమని వారన్నారు. ఒక తెలుగు వారిగా దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కూటమి ప్రభుత్వం సహించదు

**మున్సిపాలిటీ ఎన్నికల గెలుపే ధ్యేయంగా కూటమి నాయకులు కార్యకర్తలు పనిచేయాలి**

**టిడిపి కడప తెలుగు యువత జనరల్ సెక్రటరీ**

ప్రజాభూమి పులివెందుల టౌన్



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కూటమి ప్రభుత్వం అలాంటి వారిని ఉపేక్షించదని, మున్సిపల్ ఎన్నికల ధ్యేయంగా తెదేపా నాయకులు కార్యకర్తలు పని చేయాలి టిడిపి కడప తెలుగు యువత జనరల్ సెక్రటరీ అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎటువంటి వారినైనా ఉపేక్షించవద్దని, పోలీసులు గతంలో మటకపై ఎలా ఉక్కు పాదం మోపారో అలా జూదంపై కూడా ఉక్కు పాదం మోపాలన్నారు. పులివెందులలో గత కొన్ని రోజులుగా అసాంఘి కార్యక్రమంలో తెదేపా పేరు వినిపిస్తుందని మా దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలను పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఉపేక్షించాడన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి కి కానీ టిడిపి నాయకులకు గానీ ఎటువంటి సంబంధం లేదన్నారు. నాయకులు కార్యకర్తలు పులివెందుల మున్సిపాలిటీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు ఎవరికి ఏ అవసరం వచ్చినా టిడిపి కార్యాలయంలో 24 గంటలు నాయకులు అందుబాటులో ఉంటారన్నారు. అసాంఘిక కార్యక్రమాలలో ఎవరి పేరైన వాడితే పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. యువకులు అనేకమైన వ్యసనాలకు బానిసలై జీవితం నాశనం చేసుకోవద్దు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి జూదాల పై బీటెక్ రవి చాలా సీరియస్ గా ఉన్నారన్నారు. ఇక నియోజకవర్గంలో ఎక్కడైనా జూదాలు ఆడిన అలాంటి వారిపై ఉక్కు పాదం మోపాలని ఆయన పోలీసు వారికి విజ్ఞప్తి చేశారు.

# హాకీ జూనియర్ బాలికల సీనియర్ మహిళల ఎంపికలు

ప్రజాభూమి పులివెందుల టౌన్

వైఎస్ఆర్ కడప జిల్లా సబ్ జూనియర్, జూనియర్ బాలికల సీనియర్ మహిళల హాకీ జట్ల ఎంపికలు రేపు 23-01-2025 న వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ కడప లో నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా హాకీ సెక్రటరీ ఎం శేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపికలకు సబ్ జూనియర్ బాలికలు తేది: 01-01-2009 తరువాత జన్మించిన వారి ఉండవలెను.జూనియర్ బాలికలు తేది: 01-01-2006 తరువాత జన్మించిన వారి ఉండవలెను అన్నారు.సీనియర్ విభాగమునకు వయోపరిమితి లేదు అన్నారు.అన్ని విభగముల బాలికలు, హాకీ ఆంధ్ర ప్రదేశ్ జరుపబోవు రాష్ట్ర హాకీ చాంపియన్షిప్ నందు పాల్గొనేదరు అన్నారు. ఎంపికలో పాలుగొనబోవు సబ్ జూనియర్ , జూనియర్ క్రీడాకారిణిలు తమ వెంట ఆధార్ కార్డు మరియు బర్త్ సర్టిఫికెట్ తీసుకొని రావాలన్నారు. 23-01-2025 ఉదయం 9:00 లకు, వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ హాకీ మైదానం నందు హాజరు కావలెనని, తెలియజేశారు.

# బ్యాంకుల్లో భద్రత చర్యలు పాటించాలి- సీఐ. సురేష్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె






బ్యాంకుల్లో పటిష్టమైన భద్రత చర్యలు పాటించాలని వేంపల్లె సీఐ. సురేష్ రెడ్డి సూచించారు. పులివెందుల డిఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని పలు బ్యాంకుల వద్దకు వెళ్లి, బధ్రతా చర్యలపై ఆయన సమీక్షించారు. అనంతరం బ్యాంకు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు, పలు భద్రత అంశాలపై తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు తిరుపాల్ నాయక్, రంగరావు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో వ్యక్తి మృతి హాస్పిటల్ క్లోజ్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మండలం రామయపల్లి గ్రామానికి చెందిన రామయ్య ఇంజక్షన్ వికటించి శుక్రవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ మల్లేశ్ సోమవారం విచారణ చేపట్టారు. విచారణ నిమిత్తం పోరుమామిళ్లలోని ప్రైవేట్ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఆ ఇంటి యజమానితో సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డితో చర్చించారు. ప్రైవేట్ హాస్పిటల్ను తాత్కిలికంగా మూసివేస్తున్నట్లు స్టికర్ అంటించారు.

# శత జన్మదినోత్సవ జరుపుకున్న ఓబులశెట్టి ఛాయమ్మ

ప్రజాభూమి బ్యూరో, అనంతపురం



ఆదివారం అనంతపురం నగరం పోలీస్ కాంప్లెక్స్ నందు బాలాజీ హెూమియో మందుల దుకాణం నిర్వహిస్తున్న ఓబుల శెట్టి తిమ్మరాజు తల్లి చాయమ్మ 99 వసంతాలు పూర్తి చేసుకుని శత జన్మదిన వార్షికోత్సవ సందర్భంగా తపోవనం రెండవ అడ్డ రోడ్డు నందులో నివసిస్తున్న ఓబులశెట్టి లేట్ వెంకటరమణప్ప, ఓబులశెట్టి చాయమ్మ దంపతులకు తిమ్మరాజుతో పార్టీ నలుగురు అన్నద మ్ములు, ఆరుగురు అక్కచెల్లెలు వారి కొడుకులు, కూతుర్లు ఇప్పుడు వారి కుటుంబ సభ్యులు మనళ్ళు మనవరాళ్ళు కలిపి 101 మంది ఉన్నారు. జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఛాయ మ్మకు దేవుడు ఆయుధారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో పాలుపంచు కుంటున్న శ్రీ గీతం జూనియర్ కళాశాల చైర్మన్ మనీ నాయర్, ప్రజా భూమి బ్యూరో ఇంచార్జ్ రాజా హెూన్నూర్, ఎలక్ట్రిషన్ రామకృష్ణ యాదవ్, అపోలో డయాగ్నిక్ సెంటర్ మేనేజర్ ప్రకాష్ , బాలాజీ హెూమియో స్టోర్ అధినేత తిమ్మరాజు, ల్యాండ్ లార్డ్ (ఎయిర్టెల్ షోరూం అధినేత) వెన్నపూస గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి వర్గీయులకు స్మశాన భూమిని కేటాయించాలని వినతి

ప్రజాభూమి ,లేపాక్షి



రెడ్డి వర్గీయులకు స్మశాన భూమిని కేటాయించాలని కోరుతూ కొండూరు గ్రామానికి చెందిన రెడ్డి సోదరులు సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. సోమవారం కొండూరు కు చెందిన పలువురు రెడ్డి సోదరులు ఎమ్మార్వో కార్యాలయం ముందు మాట్లాడుతూ, తాము పలు పర్యాయాలు స్మశాన వాటిక కేటాయించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. అయితే ఏ తాసిల్దార్ కూడా ఈ విషయాన్ని పట్టించుకోలేదన్నారు. తాము మరో స్మశాన వాటికలో మృతదేహాన్ని పూడ్చేందుకు తీసుకు వెళ్లిన సమయంలో ఇది తమ సొంత పొలమని, పూడ్చడానికి వీలులేదని తమను మృతదేహంతో పాటు వెనక్కు పంపడం జరిగింది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూమిని రెడ్డి స్మశాన వాటిక కోసం కేటాయించాలని వారు తహసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సోదరులు పలువురు పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి

ప్రజా భూమి, లేపాక్షి



లేపాక్షి మండల పరిధిలోని చోళ సముద్రం, కొండూరు గ్రామాల్లో నిర్వహించే ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నరసింహామూర్తి ప్రజలకు సూచించారు. చోళ సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఆధార్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈనెల 27 నుండి 30వ తేదీ వరకు కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధార్ క్యాబ్లు నిర్వహిస్తామన్నారు. ఈ ఆధార్ క్యాంపుల్లో డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాసులతోపాటు పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొంటారని ఎంపీడీవో నరసింహ మూర్తి తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ దేవప్రసాద్ బాడీ డొనేషన్ సర్టిఫికెట్ జర్నలిస్టులకు అందజేత

ప్రజాభూమి, అనంతపురము



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నందినేని దేవ ప్రసాద్ పార్థివదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలకు అందించిన నేపథ్యంలో సోమవారం బాడీ డొనేషన్ సర్టిఫికెట్ ను దేవ ప్రసాద్ సన్నిహిత జర్నలిస్టులకు అందజేశారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యాలరావు, అనాటమీ హెచ్ ఓ డి ఉమా మహేష్ చేతుల మీదుగా దేవప్రసాద్ బాడీ డొనేషన్ సర్టిఫికెట్ ను ఆర్ టి వి రిపోర్టర్ నాయుడు, ప్రజాశక్తి జర్నలిస్టు రవిచంద్ర, తదితరులు అందుకున్నారు.

# నరేంద్ర సింగ్ బేడీ మరణం పట్ల ప్రగాఢ సంతాపం

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ.

ప్రజాభూమి, అనంతపురము

శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన యంగ్ ఇండియా ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త నరేంద్ర సింగ్ బేడి మరణం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలు ప్రగాఢ సంతాపం తెలిపారు. పెనుగొండ కేంద్రంగా నరేంద్ర సింగ్ బేడీ యంగ్ ఇండియా ప్రాజెక్ట్ అనే స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం అమలు చేయడంలో విశేష కృషి చేశారన్నారు. వికలాంగులకు, మహిళలకు చేతివృత్తుల్లో శిక్షణ ఇప్పించి పరికరాలను పంపిణీ చేయడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. నరేంద్ర సింగ్ బేడి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

# ప్రత్యేక డ్రైవ్ లో 90 బస్సులపై కేసులు

## – రూ.19, 27,500 అపరాధ రుసుము వసూలు

## – ఉప రవాణా కమిషనర్ వీర్రాజు వెల్లడి

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



సంక్రాంతి రద్దీ దృష్ట్యా అధిక ధరలకు బస్ టికెట్స్ అమ్మకాలను అడ్డుకట్ట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో జనవరి 10 నుంచి 20వ తేదీ వరకు అనంతపురం జిల్లాలో ప్రైవేట్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో మొత్తం 90 బస్సులపై కేసులు పెట్టి రూ. 19,27,500 అపరాధ రుసుము వసూలు చేశారు. ఇందులో మూడు బస్సులపై అధిక చార్జీల ధరల వసూలు చేసినందుకు, మరో ఐదు బస్సులపై రోడ్ టాక్స్ లేకుండా ప్రయాణం చేసినందుకు, 82 బస్సులపై సరుకు రవాణా, అధిక వేగము, రిఫ్లెక్టర్ లేకపోవడం తదితర ఉల్లంఘనలకు, ఇతర అఫెన్సులతో కేసులు నమోదు చేశారు. ప్రజల సౌకర్యార్థం ప్రైవేటు బస్సులపై ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు సోమవారం ఉప రవాణా కమిషనర్ వీర్రాజు తెలిపారు.

# ఎమ్మెల్యే బాలకృష్ణ లేపాక్షి పర్యటనను విజయవంతం చేయండి

ప్రజాభూమి, లేపాక్షి



హిందూపురం శాసనసభ్యులు, ప్రముఖ సినీ నటులు నందమూరి బాలకృష్ణ మండల పర్యటనను విజయవంతం చేయాలని లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన లేపాక్షి లోని విద్యుత్ సబ్స్టేషన్లో పలువురు రైతులకు ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే బాలకృష్ణ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. హిందూపురం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ ఉదయం 9 గంటలకు లేపాక్షి సబ్ స్టేషన్కు రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ,ఎంపీటీసీలు, సీనియర్ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కన్వీనర్ జయప్ప కోరారు.

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో దేహదానం

ప్రజాభూమి, అనంతపురము



సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కట్టకిందపల్లి గ్రామం ప్రభాకర్ చౌదరి కాలనీకి చెందిన నీలం శంకర్ రెడ్డి మృతదేహాన్ని వైద్య విద్యార్థులు పరీక్షల నిమిత్తమై అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలకు కుటుంబ సభ్యులు అందించారు. స్థానిక సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుడి భార్య ఎన్.లక్ష్మి తన భర్త పార్థివదేహాన్ని అందజేశారు.

వివరాల్లోకి వెళితే.. అనంతపురము రూరల్ పరిధిలోని ప్రభాకర్ చౌదరి కాలనీకి చెందిన నీలం శంకర్ రెడ్డి (60) దంపతులకు సంతానం ఎవరూ లేరు. బెల్దరుగా పని చేస్తూ జీవితం కొనసాగిస్తున్నాడు. అనారోగ్యం నేపథ్యంలో కడుపు నొప్పితో భాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో జనవరి 8వ తేది చేర్పించగా, చికిత్స పొందుతూ 19వ తేది రాత్రి 11గం.ల సమయంలో మృతి చెందాడు. దీంతో మహా ప్రస్థానం వాహనం ద్వారా మృతుడి స్వగృహానికి చేర్చారు. ఈ ఉదయం అంతిమ సంస్కారాలు నిర్వహించుటకు స్థానికులు సమాచారం ఇవ్వగా, అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వైద్య విద్యార్థుల కొరకు ప్రభుత్వ వైద్య కళాశాలకు మృతదేహాన్ని అప్పగిస్తే బాగుంటుందని, ఆయన భార్య లక్ష్మిని ఒప్పించి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాన్ని సమకూర్చారు. అడిషనల్ డి.ఎం.ఇ., ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. మాణిక్యరావు, ఫోరెన్సిక్ హెచ్.ఓ.డి. డా.శంకర్ నాయక్, అనాటమీ డిపార్టుమెంటు హెచ్.ఓ.డి. డా.ఉమా మహేశ్వర రావు లకు సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్, మృతుని భార్య లక్ష్మి అధికార లాంఛనాలు పూర్తి చేసి అందచేసారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రశంస పత్రాన్ని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయికి అందచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అవయవదానం, దేహదానంపై ప్రజలలో అవగాహనా పెంచాలని, మృత దేహాలను కాల్చడం, పూడ్చడం వలన ప్రయోజనం ఉండదని, దేహాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు అందిస్తే ఎంతో మంది వైద్య విద్యార్థులకు పరిక్షలకు ఉపయోగపడుతుందని సూచించారు. ఇప్పటి వరకు సాయి ట్రస్ట్ ద్వార 9 మంది పార్థివ శరీరాలను వైద్య కళాశాలకు అందించారని, వందలాది మందితో మరణానంతరం నేత్రదానం చేయించారని, అంతేకాకుండా ఎంతో మంది అనాథలకు అంతిమసంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో బబ్లూ, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్, వైద్య కళాశాల సిబ్బంది, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు ఘన స్వాగతం

ప్రజాభూమి, అనంతపురము



ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ (వన్ మ్యాన్ కమిషన్ ఆన్ సబ్ క్లాసిఫికేషన్ ఆఫ్ ఎస్సీస్) రాజీవ్ రంజన్ మిశ్రా (రిటైర్డ్ ఐఏఎస్ అధికారి) జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక నగరంలోని ఆర్.అండ్.బి.అతిథి గృహంలో ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రాను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి., శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్, అనంతపురము జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కలు, పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.

# ప్రత్యేక న్యాయమూర్తిగా రమణయ్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ప్రత్యేక న్యాయమూర్తిగా ఎస్. రమణయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ప్రత్యేక న్యాయమూర్తి పదవీ విరమణ చేయడంతో గత నాలుగేళ్లుగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. ఈ నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఖాళీగా ఉన్న ప్రత్యేక న్యాయమూర్తి పోస్టులను భర్తీ చేయడంతో రమణయ్య ను హిందూపురం ప్రత్యేక న్యాయమూర్తిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ మేరకు ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఇందులో భాగంగా స్థానిక అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ప్రత్యేక న్యాయమూర్తిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రమణయ్య గతంలో హిందూపురం మెజిస్ట్రేట్ గా, ఇంచార్జ్ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేయడంతో పాటు అనంతపురం కార్మిక న్యాయస్థానం జడ్జిగా పనిచేస్తూ జిల్లా జడ్జిస్థాయిలో పదవీ విరమణ చేశారు. అనేక ఏళ్లుగా ఖాళీగా ఉన్న పోస్టు భర్తీ కావడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం! జెవిస్ మృతి తీరని లోటు

## -మనోధైర్యంతో ఉండండి

## - కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

ప్రజాభూమి, హిందూపురం



సీనియర్ రాజకీయ నేత, హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ జెవి వెంకట స్వామి మృతి చాలా బాధ కలిగిస్తోందని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విచారం% వ్యక్తం చేశారు. దాదాపు నాలుగు దశాబ్దాల ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వెంకట స్వామికి స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా నియమించగా రోగులకు ఎన్నో సేవలను కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారన్నారు. ఇటు ప్రభుత్వ తోడ్పాటు తోను ... అటు వివిధ వర్గాల సహకారం తీసుకొని రాష్ట్రంలోనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు. ఆయన హయాంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి ఉత్తమ అవార్డులు కూడా దక్కాయన్నారు. వెంకటస్వామి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అన్నారు. ట్రస్టు ద్వారా విద్యాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా సాదు శెట్టి సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారన్నారు. ఏ విషయంలోనైనా రాజీ పడకుండా ధైర్యంగా ముందుకెళ్లి పేదల సంక్షేమానికి వెంకట స్వామి కృషి చేశారని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకటస్వామి కుమారులు జేవి అనిల్ కుమార్, వేణుగోపాల్ లు కూడా మనోధైర్యంగా మెలిగి సామాజిక సేవా కార్యక్రమాలకు తోడ్పాటు నివ్వాలన్నారు. జేవి వెంకటస్వామి కుటుంబానికి తాను అన్ని విధాల అండగా ఉంటానన్నారు.

# నరసింహ స్వామి, సప్పలమ్మ దేవతలకు జ్యోతుల ఉత్సవం

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని ఓబులాపురం గ్రామంలో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామికి, గంగిరే కాలువ సప్పలమ్మ మాతలకు సోమవారం మహిళలు ఉపవాస దీక్షతో జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. సోమవారం నరసింహ స్వామి విగ్రహానికి అర్చకులు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి భక్తజన సందోహం మధ్యన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉపవాస దీక్షతో ప్రత్యేకంగా అలంకరించిన జ్యోతులను తమ ఇళ్ల నుండి వీధుల గుండా మోసుకు వచ్చి స్వామివారికి అర్పించారు. అనంతరం మహిళలు స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా గంగిరే కాలువ సప్పలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం లక్ష్మీనరసింహస్వామిని గ్రామంలో భక్తజన సందోహం మధ్యన ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా రాత్రి గంగిరే కాల్వ సప్పలమ్మను డప్పుల మోతల మధ్యన యువతి, యువకుల కేరింతల మధ్యన ఘనంగా ఊరేగించారు. ఈ పూజా కార్యక్రమాల్లో బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కారాగారాల్లోని ఖైదీలందరూ సమానమే

## -కుల వివక్షకు తావులేదు

## -జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వివిధ తప్పులు చేసి కారాగారాలకు వచ్చే ఖైదీలందరూ అధికార దృష్టిలో ఒక్కటేనని జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ఖైదీల నడుమ ఎలాంటి కులవివక్షకు తావు లేదని ఆయన చెప్పారు. సోమవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలతో ఏఏ నేరాలతో జైళ్లకు వచ్చారు, న్యాయవాదులు ఉన్నారా.. లేదా.. ఎప్పటినుండి జైలులో ఉంటున్నారు అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉపకారాగారంలో కుల వివక్షకు ఏ మాత్రం తావు లేదన్నారు. ఉపకారాగారంలో ఉన్న ఖైదీలందరూ సమానమేనని, అలా ఎక్కడైనా వివక్ష చూపుతుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని శివప్రసాద్ యాదవ్ సూచించారు. అదే విధంగా దారిద్రరేఖకు దిగువ నుండి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని నిందితులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనారోగ్యాలకు గురైన ఖైదీల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించాలని తెలిపారు. అదే విధంగా 18 ఏళ్ల లోపు, 70 ఏళ్ళ పైబడిన ముద్దాయిలు ఎవరైనా జైలులో ఉన్న సంబంధిత జైలు అధికారి తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. దీర్ఘకాలికంగా జైలులో ఉంటున్న ఖైదీలు ఎందుకు ఉంటున్నారు అన్న విషయాలను సైతం డిఎల్ఎస్ఎ కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన, శుచి, శుభ్రమైన ఆహార పదార్థాలను తయారు చేసి వడ్డించాలన్నారు. జైలు పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత జైలు అధికారులపై ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం జైలు గదులు, ఆహార ధాన్యాల నాణ్యత తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, న్యాయవాది సంతోషి కుమారి, ఉపకారాగార అధికారి హనుమన్న, లోక్ అదాలకు సిబ్బంది హేమావతి, పారా లీగల్ వాలంటీర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677